జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
NEWS IS RIGHT
https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 18 విశాఖపట్నం | ఆదివారం 10 సెప్టెంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# బెజవాడలో హైటెన్షన్..

## చంద్రబాబుపై ప్రశ్నల వర్షం.. ఈ రాత్రంతా సీఐడీ ఆఫీస్‌లోనే..?

## సిట్ ఆఫీస్‌లో చంద్రబాబును కలిసిన లోకేష్, భువనేశ్వరి




తాడేపల్లి: ప్రజాపాలన ప్రతినిధి: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుతో ఉదయం నంద్యాలలో మొదలైన టెన్షన్, ఇప్పుడు ఆయన బెజవాడకు చేరుకున్నాక కూడా కొనసాగుతూనే ఉంది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబును అరెస్టు చేసిన ఏపీ సీఐడీ.. చంద్రబాబును సీఐడీ ఆఫీసుకు తరలించింది. సీఐడీ ఆఫీసులో చంద్రబాబును ప్రశ్నిస్తున్నారు అధికారులు. స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేస్తున్నారు. విచారణ తర్వాత విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తారు. ఈ మేరకు అదనంగా మరో కాన్వాయ్‌ని సిద్ధం చేశారు. వైద్య పరీక్షల తర్వాత చంద్రబాబును కోర్టులో హాజరుపరుస్తారు సీఐడీ అధికారులు. బాబు వందల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారని.. దీనిలో భాగంగా ఆయన్ను అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు సీఐడీ పేర్కొంది. చంద్రబాబు అరెస్టుతో ఏపీలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. చంద్రబాబును జైల్లో పెడతారా? ఆయనకు బెయిల్ వస్తుందా? లేదా..? నెక్స్ట్ ఏం జరగనుంది..? రాత్రంతా జైల్లోనే ఉంచుతారా..? అనే ప్రశ్నలు ఉత్కంఠ రేపుతున్నాయి. అయితే, చంద్రబాబును కోర్టులో ప్రవేశపెట్టేందుకు మరి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. సిట్ కార్యాలయంలో ఇంకా విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరింత సమయం పట్టే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. కాగా.. నేషనల్ లోక్ అదాలత్ కొనసాగుతున్న నేపథ్యంలో ఇంకా కోర్టులోనే ఏసీబీ కోర్టు జడ్జి ఉన్నారు. ప్రస్తుతం కోర్టు పరిసర ప్రాంతాల్లో ఇంకా ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఏ సమయం అయినా కోర్టులో జడ్జి ఎదుట చంద్రబాబును ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

(మిగతా 5లో..)

# జీ20 సదస్సును ప్రారంభించిన మోడీ




ఢిల్లీ : ప్రజాపాలన ప్రతినిధి: భారత్ తొలిసారిగా అతిథ్యమిస్తున్న జీ-20 శిఖరాగ్ర సదస్సు ఢిల్లీ వేదికగా అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రపంచ దేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సదస్సు ప్రారంభించారు. తన ప్రసంగంతో మోడీ సదస్సును ప్రారంభించారు. ప్రారంభోపన్యాసంలో మోడీ మొరాకోలో సంభవించిన భూకంపంపై స్పందించారు. మొరాకోలో భూకంపం సంభవించడం చాలా విరాచకరమని ప్రధాని మోడీ అన్నారు. భూకంపంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రకతి విపత్తులో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం ప్రకటించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో మొరాకోకు భారత్ అండగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు జీ-20 సదస్సు జరిగే భారత్ మండపం వద్ద.. ప్రపంచ నేతలకు ప్రధాని మోడీ స్వయంగా స్వాగతం పలికారు.


# జీ20 అతిథుల ముందు.. వాస్తవాలను దాచిపెడుతున్నారు: రాహుల్ గాంధీ




దిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి: భారత్ అధ్యక్షతన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు శనివారం ప్రారంభమైంది. దిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో ప్రపంచ నేతలు సమావేశమయ్యారు.. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు కోసం దేశ రాజధానిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సుందరీకరణ పనుల్లో భాగంగా దిల్లీ లోని మురికివాడలను కూల్చివేసి, అక్కడి ప్రజలను తరలించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. కేంద్రంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచ నేతల ముందు వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు..జీ20 సదస్సు కోసం కొన్ని రోజులుగా దిల్లీలో విస్తృత ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే కోతులు, ఇతర జంతువులు వేదిక ప్రాంగణం వద్దకు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇక, సుందరీకరణ కోసం మురికివాడల్లోని ప్రజలను తొలగించి, అవి కనబడకుండా గ్రీన్ షీట్లతో కవర్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన కొన్ని దృశ్యాలు కాంగ్రెస్ సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో ఇవి కాస్తా వైరల్ అయ్యాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. "మన పేద ప్రజలను, జంతువులను కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతోంది. జీ20 సదస్సు కోసం మన దేశానికి విచ్చేసిన అతిథుల నుంచి వాస్తవాలను దాచిపెట్టాల్సిన అవసరం లేదు" అని ఎక్స్ (ట్విటర్)లో రాసుకొచ్చారు..

మురికివాడలపై మోదీ-బైడెన్ చర్చించారా?

ఇదిలా ఉండగా.. జీ20 సదస్సుకు విచ్చేసిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. శుక్రవారం రాత్రి భారత ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. అయితే వీరిద్దరి మధ్య జరిగిన భేటీలో 'దిల్లీలో మురికివాడల తొలగింపు' అంశం చర్చకు వచ్చిందా? అని అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం ప్రతినిధిని ఓ విలేకరి అడిగారు. దీనికి ఆ ప్రతినిధి బదులిస్తూ.. "అమెరికా, భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడమే మా ద్వైపాక్షిక సంబంధాల ముఖ్య ఉద్దేశం. దీని గురించే ఇరు దేశాధినేతలు చర్చించుకున్నారు" అని తెలిపారు..



## చంద్రబాబు ఆరెస్ట్ ను ఖండించిన పురందేశ్వరీ

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ: టీడీపీ అధినేత మాజీ సీఎం చంద్రబాబు నాయుడిని ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ ను ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఖండించారు. ట్విట్టర్ ద్వారా ఆమె స్పందిస్తూ శనివారం నాడు చంద్రబాబును అరెస్ట్ చేయడం జరిగిందని సరైన నోటీసు ఇవ్వకుండా, ఎఫ్ఐఆర్ లో పేరు పెట్టకుండా, వివరణ తీసుకోకుండా, ప్రొసీజర్ ఫాలో కాకుండా ఆయనను అరెస్ట్ చేయడం సమర్థనీయం కాదని చెప్పారు. చంద్రబాబు అరెస్ట్ ను బీజేపీ ఖండిస్తోందని తెలిపారు...

# స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబే ప్రధాన నిందుతుడు : ఏపీ సీఐడీ



విజయవాడ : ప్రజాపాలన ప్రతినిధి: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై ఏపీ సీఐడీ డీజీ సంజయ్ స్పందించారు. చంద్రబాబు అరెస్ట్‌కు సంబంధించిన వివరాలను ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చంద్రబాబును ఈరోజు ఉదయం 6 గంటలకు నంద్యాలలో ఆర్కే ఫంక్షన్ హాల్ నుంచి సీఐడీ బృందం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్‌లో రూ. 550 కోట్ల స్కామ్ జరిగిందని చెప్పారు. ప్రభుత్వానికి రూ. 371 కోట్ల నష్టం వచ్చిందని తెలిపారు. నకిలీ ఇన్‌వాయిస్‌ల ద్వారా షెల్ కంపెనీలకు నిధులు మళ్లించారని తెలిపారు. చంద్రబాబుకు అన్ని లావాదేవీల గురించి తెలుసునని అన్నారు. ఈ కేసుకు సంబంధించి కీలక పత్రాలను మాయం చేశారని.. ఈ స్కామ్‌లో బెనిఫిషియరీ కూడా చంద్రబాబేనని అన్నారు. ఈ కేసు దర్యాప్తులో చంద్రబాబు నాయుడే ప్రధాన నిందుతుడని తేలిందని చెప్పారు. చంద్రబాబును కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈడీ, జీఎస్టీలు కూడా ఇప్పటికే ఈ కేసును విచారించాయని తెలిపారు. ఈ కేసులో నారా లోకేశ్ ను కూడా ప్రశ్నించాల్సి ఉందని చెప్పారు. నిధులు కాజేసేందుకే స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. కేబినెట్ ఆమోదం లేకుండానే కార్పొరేషన్ ను ఏర్పాటు చేశారని చెప్పారు. గంటా సుబ్బారావును కార్పొరేషన్ ఎండీ, సీఈవోగా నియమించారని తెలిపారు. ఆయనకు నాలుగు పదవులు కట్టబెట్టారని అన్నారు. ఈడీ, జీఎస్టీ సంస్థలు కూడా దీనిపై విచారణ జరిపాయని చెప్పారు. నకిలీ ఇన్ వాయిస్ ల ఆధారంగా నగదు బదిలీ చేశారని తెలిపారు. న్యాయ పరంగా అన్ని చర్యలు తీసుకునే చంద్రబాబును అరెస్ట్ చేశామని తెలిపారు. అన్ని వివరాలు బయటకు రావాలంటే చంద్రబాబును అరెస్ట్ చేయడం తప్పదని అన్నారు. ఈ కేసులోని ఇతర నిందితులు దుబాయ్, యూఎస్ లలో ఉన్నారని... వారిని అక్కడి నుంచి తీసుకురావడానికి ఆయా దేశాలకు అధికారులు వెళ్తారని చెప్పారు.

# భూకంప విలయం.. 300 మంది మృతి



మొరాకో : ప్రజాపాలన ప్రతినిధి: మొరాకోలో విషాదం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి భారీ భూకంపం సంభవించింది. ఒక్క సారిగా వచ్చిన ఈ భూ ప్రకంపనల దాటికి 296 మంది మృతి చెందారు. అయితే అధికారికంగా ఈ మరణాల ఇంకా గణాంకాలు విడుదల కాలేదు. భారత కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి 11:11 గంటలకు మరకేష్‌కు నైరుతి దిశగా 44 మైళ్ల (71 కిలోమీటర్లు) దూరంలో 18.5 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. రిక్టర్ స్కేల్ పై 6.8 తీవ్రతగా నమోదైన ఈ భూకంపం వల్ల దాదాపు 10 నిమిషాల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ భూకంపం వల్ల ఇళ్లు కూలడంతో మరణాలు సంభవించాయి. అలాగే అనేక మందికి గాయాలు అయ్యాయి. మొరాకో భూకంపం దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎక్స్(ట్విటర్)లో ఆయన సంతాప సందేశం ఉంచారు. పోర్చుగల్, అల్జీరియాలోనూ భూకంపం సంభవించినా.. అవి స్వల్ప ప్రకంపనలే అని, ఎలాంటి నష్టం వాటిల్ల లేదని సమాచారం.

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి. ఆర్. అంబేడ్కర్.
బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.... కదలి రండి.....!
సభ్యులకు విజ్ఞప్తి
బ్యాంకులు బహుజనులకు అప్పులు సరిగా ఇవ్వట్లేదు అనేది బహిరంగ రహస్యం.
ఇప్పటికే 30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందించింది.
లక్షలాది పేద బహుజనులను అధిక వడ్డీల నుండి విముక్తుల్ని చేయడానికి
బహుజన బ్యాంకు నిర్మాణ క్రమంలో మీరు సభ్యులుగా చేరండి.
స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.
బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 94400 77239
విశాఖపట్నం 0891-2791205 7660027696

# మచిలీపట్నంలో ఉద్రిక్తత...

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై ధ్వజమెత్తిన పార్టీ నాయకులు, కార్యకర్తలు



మచిలీపట్నం టౌన్ సెప్టెంబర్ 09 ప్రజాపాలన శనివారం తెల్లవారుజామున మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ని అరెస్టు చేయడంతో మచిలీపట్నంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండించి పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. ముందస్తుగానే పలువురు నాయకులను పోలీసులు అరెస్టులు చేయగా నేను అసలు తలపడానికి బయలుదేరిన మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావును పోలీసుల అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు గారు మాట్లాడుతూ.. ఈరోజు చీకటి రోజు ప్రజాస్వామ్యబద్ధంగా రాష్ట్ర పరిపాలన జరగట్లేదు అనడానికి ఈరోజు చంద్రబాబు నాయుడు అరెస్ట్ నిదర్శనం అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి యొక్క పైశాచిక ఆనందం కోసం ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో చెప్పకుండా ఎఫ్ ఐఆర్లో పేరు లేకుండా చంద్రబాబు నాయుడుని పోలీసులు అరెస్టు చేయడం దారుణమైన విషయం అని అన్నారు. రెండు లక్షల మందికి పైగా యువతకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తే స్కిల్ డెవలప్మెంట్ లో అవకతవకలు జరిగాయి అంటూ చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేయుటం హేయమైన చర్య అని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో అవకతవకలు జరిగితే ఐఏఎస్ లు బాధ్యత వహించాలి గాని ముఖ్యమంత్రికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. ప్రజల దృష్టిని దారి మళ్ళించడానికి ప్రజా సమస్యలపై పోరాడుతున్న చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయడం లాంటి దారుణమైన విషయం ఇంకొకటి ఉండదు అన్నారుతెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు జగన్మోహన్ రెడ్డి ఉన్మాదానికి ఇదొక పరాకాష్ట. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర. అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర. రాష్ట్ర ప్రజలందరూ అక్రమ అరెస్టును ఖండిస్తూ తీవ్ర నిరసన తెలియజేస్తున్నారు. దాదాపు 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడు మా ఆయన మచ్చలేని మనిషి చంద్రబాబు. సంబంధంలేని విషయంలో అక్రమ కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ కాపీలో పేరు లేని చంద్రబాబుని అరెస్ట్ చేస్తున్నారు. ఇదొక ఉద్దేశపూర్వకంగా చేసిన అరెస్టుగా ఒక ఉన్మాది చర్యగా మేము భావిస్తున్నాం. వాస్తవాలన్నీ కూడా ప్రజలు గ్రహిస్తున్నారు.. ప్రతిదీ నిశితంగా పరిశీలిస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో దాదాపు రెండున్నర లక్షల మంది ట్రైనింగ్ తీసుకుని 70000 మందికి పైగా ఉద్యోగాలు సంపాదించారని సాక్షాత్తు కోర్టు ఏ తెలియజేసింది. దీనిపైన ప్రజాగ్రహాన్ని, నిజ నిరసనను ఎదుర్కొనడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉండాలి. ఈ రోజు హౌస్ అరెస్ట్ లతో నాయకుల్ని, కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేయాలని ముట్టడించాలని చూస్తున్నావ్ అది నీ వల్ల కాదు జగన్ రెడ్డి. న్యాయస్థానాల ద్వారా న్యాయం కోసం పోరాటం చేస్తాం నిజ నిర్ధారణతో, నీతి నిజాయితీతో చంద్రబాబు బయటకు వస్తారు. దాదాపు 16 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి, 32 కేసుల్లో ప్రథమ ముద్దాయిగా ఉన్న వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే ఇదే విధంగా జరుగుతుంది. ముందస్తుగా మచిలీపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులను ఉదయం నుంచి పరిమితమైనాయి. దీనితో దూరప్రాంతాలకు వలసినటువంటి ప్రయాణికులు ఇబ్బందులకు గురి అయ్యారు.

## మండలంలో పలువురి తెలుగు తమ్ముళ్లును హౌస్ అరెస్ట్ చేయడం తగదు



గోకవరం సెప్టెంబర్ 9 ప్రజా పాలన: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్టు నిరసిస్తూ గోకవరం మండలంలో టిడిపి నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు .రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి ఉంగరాల రాములు ను జగ్గంపేట నియోజకవర్గం ఐ టీడీపీ ఛాంపియన్ ఉంగరాల గణేష్ ను మాజీ జెడ్పిటిసి పాలూరు బోసు బాబును రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి గునుపే భరత్ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పాలాడి శ్రీనివాస్ ను రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్ ను టిడిపి రైతు అధ్యక్షులు చింతల రామకృష్ణ ను ఏలేటి పందును హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. శనివారం ఉదయం నుంచి గోకవరం పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మద్దతు తెలపడానికి జగ్గంపేట బయలుదేరిన మండల టిడిపి నాయకులు ను వెళ్ళనివ్వకుండా గృహనిర్బంధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉంగరాల రాములు మాట్లాడుతూ మచ్చలేని నాయకుడు చంద్రబాబు అని 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఒక నిబద్ధతతో పని చేసిన ఆయన 14 సంవత్సరాల ప్రతిపక్ష నేతగా 43 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎక్కడ అవినీతికి పాల్పడకుండా నిజాయితీతో పనిచేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదు లాంటి నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబు కే చెందుతుందని ఈ సైకో ముఖ్యమంత్రి ఏదో విధంగా చంద్రబాబు మీద బురద జల్లి పైశాచిక ఆనందం పొందాలని ఈ అరెస్టు జరుగుతున్నాయని ఉంగరాల రాములు తో పాటు మండల టిడిపి నాయకులు తీవ్రంగా విమర్శించారు.

## సాధారణ కాన్పులు కోసం గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలి: ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 9 : ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య అధికారులు డా యం గంగు నాయుడు, డా షేక్ సహనాజ్ సదియ ఆధ్వర్యంలో కుసులవాడ పంచాయతీ ఇచ్చాపురం గ్రామం నుండి ఆనందపురం పంచాయతీ ఎస్సీ బీసీ కోలని మరియు లోడగల వాణి పాలెం నుండి మూడు సాధారణ కాన్పులు జరిపించారు తల్లులు మరియు బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ తెలిపారు డెలివరీ కేసులను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా పి జగదీశ్వర్ రావు సందర్శించి ప్రతి పీహెచ్సీలో నెలకు 5 నుంచి 10 డెలివరీ కేసులు జరగాలని నిర్దేశించారు ఆ కేసులను ఆరోగ్యశ్రీలో అప్లోడ్ చేయమని ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక వైద్య అధికారి పీ సాంబమూర్తి సి హెచ్ ఓ, మరియు పీ హెచ్ సి యన్ . కృష్ణవేణి ఇతర పిహెచ్సి సిబ్బందికి సూచనలు ఇచ్చారు

## చంద్రబాబు అరెస్ట్ రాష్ట్రానికి బ్లాక్ డే కాదు... తెలుగుదేశం పార్టీకి బ్లాక్ డే: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :ఈరోజు ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని స్కిల్ డెవలప్మెంట్ పేరిట ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని అరెస్ట్ చేయడం రాష్ట్ర చరిత్రలో ఒక బ్లాక్ డే గా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభివర్ణించడం విడ్డురంగా ఉందని, ఈరోజు ఖచ్చితంగా బ్లాక్ డే నే కానీ అది రాష్ట్రానికి కాదు తెలుగుదేశం పార్టీకి అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. చంద్రబాబు బాబు నాయుడు గారు చాలా అనుభవం కలిగిన నాయకుడు అని 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి చేశారని, 17 సంవత్సరాలు ప్రతిపక్ష హోదాలో పనిచేసిన నాయకుడు అని అటువంటి వారిని అరెస్టు చేస్తారా అని తెలుగుదేశం పార్టీ వారు ప్రశ్నిస్తున్నారని,అంత అనుభవం కలిగిన నేతకు చట్టం ముందు అందరూ సమానమే అని తెలియదా అని,తప్పు ఎవరు చేసినా తప్పించుకోలేరని తెలుసు కోవాలని, ఒక వేళ అవి తప్పుడు కేసులు అయితే చంద్రబాబు పోలీసులకు సహకరించి న్యాయస్థానాల ద్వారా న్యాయం పొందొచ్చు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మా నాయకుడు మీద వచ్చిన ఆరోపణల్లో 241 కోట్లు మేము మా కార్యకర్తలు చందాలు వేసుకొని కట్టేస్తామని, జగన్మోహన్ రెడ్డి మీద ఆరోపణ వచ్చిన 43 వేల కోట్లు కట్టేస్తారా అని సవాలు విసురుతున్నారు,ఇది కూడదా ఆ నాయకుల అనుభవాన్ని వారే తగ్గించుకున్నట్టు ఉందన్నారు, తినేసింది తిరిగి కట్టేస్తే న్యాయస్థానాలు వదిలేయవని, మనం నిర్దోషులం అని నిరూపించుకోవాలని అన్నారు, మీ నాయకుడు తప్పు చేశారని మీరు నమ్మేతే ప్రజల సొమ్ము మీరు చందాలు వేసుకొని తిరిగి కట్టేస్తే మంచిదే అని మా నాయకుడు మీద మాకు నమ్మకం ఉందని, మా నాయకుడు నిర్దోషి అని నిరూపించుకుంటాం అన్నారు. జగన్ మీద అవినీతి కేసులు ఉంటే అవి వాస్తవం అన్నట్టు చంద్రబాబు మీద కేసుల అయితే మాత్రం వేధింపులు అనడం ప్రతిపక్షాలకు అలవాటైంది అన్నారు. చంద్రబాబుకు తను చేసిన తప్పులు తెలుసుకాబట్టి గత వారం నుండి నన్ను అరెస్ట్ చేస్తారని చెప్పుకొచ్చారని, తప్పు చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు కు అనుభవపూర్వకంగా తెలిసిందని ఆయన అన్నారు. పాపం తెలుగుదేశం నాయకులకే తెలీక శపథాలు చేస్తూ, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ నాయకుల రాజకీయ భవిష్యత్ మరియు పార్టీ భవిష్యత్ అంధకారంలో పడిందని,చంద్రబాబు లేని తెలుగుదేశం పార్టీ దిక్కు తోచని స్థితిలో జగన్మోహన్ రెడ్డి మీద విమర్శలు చేస్తూ జనాన్ని తప్పుదోవ పెడుతున్నారని అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజు, టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, మండల సేవాదళ్ కన్వీనర్ కీలపర్తి వీరబాబు, నాయకులు నీలపల్లి అప్పారావు, పచ్చిపులుసు వీరబాబు,దత్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుపై గుడివాడ నియోజకవర్గంలో పలు నిరసనలు



గుడివాడ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు చేసిన సందర్భంగా గుడివాడ నియోజకవర్గంలో పలుచోట్లు నిరసనలు, దిష్టిబోమ్మలు దగ్ధం చేశారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుతో నియోజవర్గంలో టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ అధ్వర్యంలో రూరల్ మండలంలోని మోటూరు అడ్డరోడ్డు వద్ద టిడిపి కార్యకర్తలు రోడ్డుపై బైటాయించి, ప్రభుత్వం దిష్టిబ్మోమను దగ్ధం చేసి, రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు అధ్వర్యంలో నందివాడ మండలంలో నిరసన, గుడ్లవల్లేరు అధ్యక్షుడు కోసరాజు బాపయ్యచౌదరి, కోడాలి రామరాజుల అధ్వర్యంలో నిరసనలు తెలిపారు.

## అభిమానుల కోలాహలం మధ్య జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవీ రఘురామ్ జన్మదిన వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవీరఘురాం పుట్టినరోజు వేడుకలు అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా ఈరోజు వారి స్వగృహంలో నిర్వహించారు, కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి వేడుకలు నిర్వహించారు. జడ్పీటీసీ బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుండి జగ్గంపేట మండలంలో పలు సమస్యలు జిల్లా పరిషత్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంతో పాటుగా జిల్లా పరిషత్ నుండి నిధులు తీసుకువచ్చి ఎప్పటి నుండో పరిష్కారం కానీ పలు సమస్యలు పరిష్కరిస్తున్నారని, ఉదాహరణకు జగ్గంపేట స్మశానవాటిక అభివృద్ధి, డ్రైన్స్ తదితర పనులు పూర్తి చేసారని పలువురు ఆమె సేవలు కొనియాడారు. భవిష్యత్ లో ప్రజలకు మరింత చేరువుగా ఉండి రాజకీయంగా ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజు, టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు వర ప్రసాద్,జగ్గంపేట సేవాదళ్ కన్వీనర్ కీలపర్తి వీరబాబు, కిర్లంపూడి మండల సేవాదళ్ కన్వీనర్ కర్రి నారాయణ మూర్తి, నాయకులు నీలపల్లి అప్పారావు, పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రావి అరెస్టు



గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు చేసిన సందర్భంగా ఎటువంటి అల్లర్లు జరగకుండ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును శనివారం ఇంటి వద్ద అరెస్టుచేసి నందివాడ పోలీసు స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకలు నందివాడ చేరుకుని నందివాడ సెంటర్‌లో జగన్‌మోహనరెడ్డి డౌన్ డౌన్ అంటు దిష్టిబోమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు.

## ది గుడివాడ క్లబ్‌లో నేడు జిల్లాస్థాయి షెటిల్ టోర్నమెంట్



గుడివాడ : ది గుడివాడ క్లబ్(ఆఫీసర్స్‌క్లబ్) వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం సాయంత్రం జిల్లాస్థాయి షెటిల్ టోర్నమెంగట్ పోటిలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ ఉపాధ్యక్షుడు గుత్తా నాని, కర్యదర్శి చింతపల్లి రాంప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక గుడివాడ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో వారు మాట్లాడుతూ ది గుడివాడ క్లబ్ 100 వసంతలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం 6గం॥లకు వివిధ సంస్కృత్తి కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయి షెటిల్ టోర్నమెంట్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కోడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనతరం 15 మంది సినీయర్ సభ్యులను సత్కరించడం, టోర్నమెంట్‌లో విజేతలకు క్యాష్ అవార్డుతో సత్కరిచండం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి క్లబ్ సభ్యులు పాల్గొని విజయం వంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో క్లబ్ ట్రజరీ అడపా జగదీష్(పండు), సభ్యులు పల్లపోతు రమేష్, కంటిపూడి రవికుమార్, కట్టా రాంబాబు, గుమ్మడి పార్ధసారధి, తదితరులు పాల్గొన్నారు.

## వెనిగండ్ల అధ్వర్యంలో నిరహర దీక్ష



గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్రమ అరెస్టును ఖండిస్తు టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము తన కార్యాలయం వద్ద శనివారం కార్యకర్తలతో నిరహార దీక్షలు చేశారు. అనతరం ఏలూరురోడ్డు రహదారిపై రాము యూత్ సభ్యులు రాస్తారోకో చేసి, రోడ్లపై టైర్లు కాలుస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఎమ్మెల్యే గారి పెళ్లి కానుక పంపిణీ

తిరుపతి జిల్లా, పాకాల, సెప్టెంబర్ 9 (ప్రజాపాలన న్యూస్): తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం,మన ప్రియతమ నాయకులు చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, డాక్టర్ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజక వర్గంలో జరుగుతున్న పెళ్లిళ్లకు తన సొంత నిధులతో పెళ్లి కానుకను అందిస్తున్నారు. అందులో భాగంగా శనివారం పాకాల మండలం, మద్ది నాయన పల్లి పంచాయతీ, అయ్యవారిపల్లి నివాసం ఉంటున్న వదువు యం. దీప వెడ్స్ వి. విజయ్ కుమార్ 10/09/2023 వ తేదీన పెళ్లి సందర్భంగా ,వారికి బంగారు తాళిబొట్టు, బాసికలు, వెండి మెట్టెలు, వరుడు,వధూవరులకు బట్టలు, తిరుమల లడ్డు , వడ మరియు గ్రీటింగ్ కార్డ్ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంపించడం జరిగింది. ఈ పెళ్లి కానుకను సర్పంచ్ గిరిధర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఈశ్వరయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ జయదేవ, వార్డు మెంబర్ రేణుక, వెంకటేష్, మరియు గ్రామ పెద్దలు పెళ్ళికూతురు తల్లిదండ్రుల అందజేయడం జరిగింది.

## ఆసుపత్రి, మహిళా భవనం నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, సెప్టెంబర్ 09, (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి మండలం, ముంగిలిపట్టు %ఎశ్రీ% 80గ్రామ పంచాయతీ పరిధిలో రూ.47 లక్షల నిధులతో నిర్మిస్తున్న ఆసుపత్రి, మహిళా భవనం నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. శనివారం చేపట్టిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి భవన నిర్మాణానికి తొలి ఇటుకను అమర్చారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ముంగిలిపట్టు గ్రామ ప్రజలు, ఆసుపత్రి నిర్మాణం ఓ మంచి కార్యక్రమం.. గ్రామానికి సంబంధించిన కార్యక్రమం.. పార్టీలు, కులాలు, మతాలకు ఆపాదించాల్సిన అవసరం లేదన్నారు. మంచి పనికి అడ్డంకులు ఎదురవుతూ ఉంటాయి.. ఇది సర్వసాధారణం.. వీటన్నిటినీ అధిగమించి ప్రజారోగ్యం కోసం అవసరమైన ఆసుపత్రి నిర్మాణం చేపట్టి ముంగిలిపట్టు గ్రామ ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటాం.. ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం.. ప్రజల కోసం నిర్మించే పనులకు అడ్డుతగల వద్దు.. ఇది సమంజసం కాదన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అభివృద్ధి పనుల్లో పాలుపంచుకోవాలని అన్ని వర్గాల వారికి పిలుపునిచ్చారు. ముంగిలి పట్టు గ్రామ అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మా నాన్న, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు ఒక్క మాట చెప్పారు.. ఎన్నికలు జరిగే నాలుగు రోజులు మాత్రమే రాజకీయం చేయాలని.. మిగిలిన 4 సంవత్సరాల 10 నెలలు ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారన్నారు. ఆయన మాటలకు అనుగుణంగా నడుచుకుంటాం.. కుట్రలు, కుతంత్రాలు అభివృద్ధికి ఆటంకంగా మారుతాయన్నారు. ఆసుపత్రి, మహిళా భవన నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు, అక్క, చెల్లమ్మలు, అన్నదమ్ముళ్ళకు కృతజ్ఞతలు తెలియజేసిన మోహిత్ రెడ్డి..

## అభివృద్ధికి మారు పేరు చంద్రబాబు



రెంటచింతల.. సెప్టెంబరు 9. (ప్రజాపాలన ప్రతినిధి): 14 ఏళ్ల ముఖ్యమంత్రి గా పని చేసి 40 ఏళ్ల రాజకీయ అనుభవంలో పేదలకు అనేక సంక్షేమ పధకాలు అందించి మచ్చలేని, నిజాయితీ నిస్వార్థంపాలనతో,అభివృద్ధి అంటే చంద్రబాబు, చంద్రబాబు అంటే అభివృద్ధి అనేవిధంగా రాజకీయం చేసిన చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడంతో రాష్ట్రంలో అంధకారం అలుముకున్నదని టీడీపీ నేతల విమర్శించారు.చంద్రబాబుని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రమైన రెంటచింతలలోని మాచర్ల గుంటూరు ప్రధాన రహదారి పై రాస్తారోకో చేపట్టారు.బాబు అరెస్ట్ తో జగన్ కళ్ల మంట చల్లారిందని, ప్రతి ఒక్కరు తనలాగే జైలుకు పోవాలనుకుంటున్నారని,పైశాచిక ఆనందంలో ఈదొక భాగమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ఉపాధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి,ఎన్. శ్రీనివాసరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు.సుమంత్ రెడ్డి టౌన్ అధ్యక్షుడు మూలి. రాజారెడ్డి.నాగయ్య చౌదరి, బాలయ్య చౌదరి,చేరెడ్డి.కృష్ణారెడ్డి,దళిత నేతలు మర్రి.రాజ్ కుమార్,మామిడి.రవి,సామ్యూల్,దానయ్య,దండే.శివయ్య తదితరులు పాల్గొన్నారు.నిరసన ప్రదర్శన చేసి ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పోలీసులు హుందాగా వ్యవహారించారు.

## డి సి హెచ్ ఎస్ సనత్ కుమారి సిహెచ్ సి ని ఆకస్మిక తనిఖీ



గోకవరం సెప్టెంబర్ 9 ప్రజా పాలన మండల కేంద్రమైన గోకవరంలో శని వారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు డి సి హెచ్ ఎస్ సనత్కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మీ విలేకరులతో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సేవలు ఏ విధంగా వైద్యం అందిస్తున్నారు అన్ని కేసులు ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురావాలని ఒక్క గైనకాలజిస్ట్ కేసులో కాదు జనరల్ సర్జన్ టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ తదితర రోగాల బారిన పడిన వారికి ఆరోగ్యశ్రీలో సేవలు అందించాలని ఆమె వివరించారు నూతన భవనం ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది అని అడగగా నెల రెండు నెలల లో క్రింద ఫ్లోర్ అందుబాటులోకి వస్తుందని కాంట్రాక్ట్ వివరించాడని ఆమె తెలిపారు ఇక్కడ డాక్టర్లు ఎంతో కష్టపడి సేవలు అందిస్తున్నారని వారిని ఆమె అభినందించారు ప్రతి నెల 9వ తారీకు గర్భిణీ స్త్రీలకు భోజన ఏర్పాట్లు చూస్తున్న పాస్టర్ డేవిడ్ పాల్ అని ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వనజ కుమారి డాక్టర్ రవికుమార్ హెడ్ నర్స్ లీల ఆరోగ్య మిత్ర కాశీ తదితరులు పాల్గొన్నారు

## పండుగ వాతావరణంలో ఉపాధ్యాయులకు సన్మానం



తిరుపతి, యస్.వి.యూనివర్శిటి, సెప్టెంబర్ 09 (ప్రజాపాలన న్యూస్): "భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనది. సమున్నతమైనది, గౌరవప్రదమైనది. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుది. సమాజంలో ఒక వ్యక్తి, నడకకు, నడతకు, పురోగతికి, శ్రేయస్సుకు గురువు నిర్దేశించే మార్గం తప్పనిసరి. వ్యక్తి వికాసానికైనా, దేశ వికాసానికైనా ఉత్తమ గురువు ప్రోత్సాహం, అనుగ్రహం, ఆశీర్వాదం అనివార్యం. ఒక్క మాటలో చెప్పాలంటే గురువంటే వెలిగే దీపం వంటి వారు. అంతటి గొప్పతనం కలిగిన గురువులను చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతి ఏటా కొత్త బట్టలు, స్వీట్లు పంపిణీ చేసి శాలువలతో ఘనంగా సత్కరించడం తన బాధ్యతగా పెట్టుకున్నారు. ఈ ఏడాది ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గురువులందరినీ సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు." తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియం వేదికగా శనివారం చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థలు, అంగన్ వాడీ కేంద్రాలలో పనిచేసే 1800 మంది గురువులకు ఘనంగా సన్మానించారు. సుమారు మూడు గంటల పాటు నిలుచున్న తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఒక్కొక్క ఉపాధ్యాయున్ని ఆత్మీయంగా పలుకరిస్తూ శాలువతో సత్కరించి కొత్త బట్టలు, స్వీట్లు చేతికిచ్చి వారి నుంచి ఆశీస్సులు స్వీకరించారు. గురువులను సత్కరించే బృహత్తరమైన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, తుడా కార్యదర్శి లక్ష్మీ, డీఈవో శేఖర్ లు విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## లియో గ్లోబల్ ఓవర్సీస్ వారి సారథ్యం లో విదేశీ విద్యా పై ఉచిత అవగాహన కార్యక్రమం




పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 9 (ప్రజా పాలన ప్రతినిధి.): లియో గ్లోబల్ ఓవర్సీస్ వారి సారథ్యం లో విదేశీ విద్యా పై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు గ్లోబల్ ఓవర్సీస్ సంస్థ డైరెక్టర్ లగడపాటి అంజి బాబు తెలిపారు.శనివారం పట్టణ పరిధిలో కోమల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.విదేశీ విద్య కు వెళ్ళే అనేక మంది విద్యార్థులు సరైన అవగాహన లేక కొన్ని విదేశీ కన్సల్టెన్సీ లని నమ్మి మోస పోతున్నారు అని అయన అన్నారు.కేవలం ప్రాసింగ్ ఫీజ్ కింద కొంత కన్సల్టెన్సీ వారు విద్యార్థుల వద్ద నుండి వేలకు వేల రూపాయలు విద్యార్థుల వసూలు చేస్తున్నారు అని అలాంటి వారిని నమ్మి ఎవరు మోసపోవద్దు అని అంజి బాబు అన్నారు.అదే విధంగా తమ సంస్థ 2015 లో మా పెద్ద అన్నయ్య ఆధ్వర్యంలో తొలి బ్రాంచ్ లండన్ ఏర్పాటు చేశాం అని అన్నారు.రాష్ట్ర పరిధిలో ఇంకా అనేక చోట్ల బ్రాంచ్ ఏర్పాటు చేశాం అని అన్నారు.విదేశీ విద్య కోసం వెళ్ళే వారు ఎంతో నమ్మకమైన లియో గ్లోబల్ ఓవర్సీస్ సంస్థ ను సంప్రదిస్తే విదేశీ విద్య, ఉద్యోగాలకు విలువైన సలహాలు ,సూచనలు అందిస్తాం అని అన్నారు.ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని పలు కళాశాల కు చెందిన విద్యార్థినిలు అక్కడికి వచ్చి తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి,నరసరావుపేట లియో గ్లోబల్ ఓవర్సీస్ బ్రాంచ్ మేనేజర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి. గ్రామస్తులతో కలిసి స్తలాన్ని పరిశీలించిన ఎంపీ మద్దెల గురుమూర్తి మరియు బియ్యపు పవిత్రా రెడ్డీ



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గాజులమండ్యం గ్రామం నందు విద్యార్థులు,గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందంటూ విద్యార్థులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కి తెలియచేయగా ఈరోజు తిరుపతి ఎంపీ గురుమూర్తి తో కలిసి రేణిగుంట మండల ఇంచార్జ్ శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు గాజుల మన్యం అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం పనులు నిర్వహించేందుకు వీలుగాఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు.శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ.రేణిగుంట మండలంలోని గాజులమండ్యం గ్రామం నందు విద్యార్థులు తమ పాఠశాలలు వెళ్లడానికి మరియు గ్రామస్తులు అత్యవసర సమయంలో గ్రామం నుంచి వెళ్లడానికి అండర్ పాస్ బ్రిడ్జి న లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ,నేడు ఆ ప్రాంతాన్ని ఎంపిగురుమూర్తి గారితో కలిసి పరిశీలించామని,త్వరలోనే అధికారులతో సంప్రదింపులు జరిపి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరిగే విధంగా కార్యాచరణ చేపడతామని ఎంపీ గురుమూర్తి గారు,శ్రీపవిత్ర రెడ్డి గారు విద్యార్థులకు హామీ ఇచ్చారు. దీంతో శ్రీపవిత్ర రెడ్డి కి మరియు ఎంపీ గురుమూర్తి కి విద్యార్థులు మరియు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఎంపిపి హరిప్రసాద్ రెడ్డి,సర్పంచ్ గంగారీ రమేష్,ఎంపీటీసీలు ధనంజయ రెడ్డి,వెంకట్ రమణ రెడ్డి,ఆనంద్ రావ్,దయాకర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,హరిప్రసాద్ రెడ్డి,మోహన్ రెడ్డి,భాస్కర్ యాదవ్,నారయ్య యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధించడానికే మాజీ ముఖ్యమంత్రి ఆక్రమ అరెస్టు - పిన్నమనేని బాబ్జీ



గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్రమంగా అరెస్టు చేయడం దారుణమాని అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని వూర్ణ వీరయ్య(బాబ్జి) తీవ్రస్థాయిలో ఖండించారు. శనివారం తన కార్యలయంలో విలేకర్లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఎంటువంటి నోటిసులు ఇవ్వకుండా తెల్లవారజామున అరెస్టు చేయడం దారుణమన్నారు. చంద్రబాబు అరెస్టుకు రాష్ట్రం మొత్తం ఖండిస్తుందని ఇలాంటి చర్యలు తీసుకున్న ప్రభుత్వనికి ప్రజలు బుద్ధి చేబుతారన్నారు.

## నేడు ఎన్టీరామారావు ఆత్మ శాంతించిన రోజు ప్రభు త్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 9ప్రజాపాలనప్రతినిధి పట్టణం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను విలే కరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో 550 కో ట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన ప్రధాన నింది తుడైన చంద్రబాబును అరెస్టు చేయడం అక్రమమేమి కాదని అత్యంత ఆవశ్యకం అని అన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ విభాగానికి సంబంధించి 550 కోట్ల రూపాయలు స్కామ్ లో ప్రభుత్వానికి 371 కోట్ల రూపాయలు నష్టం కలిగించిన ఏ1 ముద్దాయి చంద్రబాబు నిజ స్వరూపం బట్టబయలైందని తెలిపా రు.రాష్ట్రం అప్పుల పాలయింది రాష్ట్రాన్ని జగన్మోహ న్ రెడ్డి నాశనం చేస్తున్నారు అంటూ బాధ్యతల గు రించి మాట్లాడే చంద్రబాబు ఇప్పుడు ప్రభుత్వానికి సంబంధించిన 371 కోట్ల రూపాయలు దోచుకు తిన్న ట్లు బహిర్గతం అవ్వడం అత్యంత దారుణం అన్నారు ఇదేనా చంద్రబాబుకు రాష్ట్రం పట్ల ఉన్న బాధ్యత ఇ లా దోచుకుని తినడానికైనా మరల ముఖ్య మంత్రిగా అవకాశం కల్పించాలని ప్రజలను మభ్యపెడుతూ వ స్తున్నాడు తెలిపారు.ఇప్పటికైనా ప్రజలందరూ ఆలో చించాలని కోరారు.వారి పాపం పండి రాష్ట్రంలో చం ద్రబాబు ఆయన కొడుకు లోకేష్ చేస్తున్న అవినీతి అ క్రమాలు ఒక్కొక్కటి బయటపడుతున్నాయని వారిని ఎవ్వరు కాపాడలేరని చట్టం తనుపని తాను చేసుకు పోతుందన్నారు.

## చంద్రబాబు అరెస్టు రాజ్యాంగ విరుద్ధం అంటున్న యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 9 : టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ రాజ్యాంగ విరుద్ధమని వేములవలస ఉపసర్పంచ్, యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఖండించారు. దేశంలోనే మంచి విజన్ ఉన్న నాయకుడిగా సీనియర్ గా మిగతా రాష్ట్రాల వారు చెప్పుకుంటారని గుర్తు చేశారు. ఈ సందర్భంలో ఆయనను అరెస్టు చేయడం చాలా దారుణమని అభిప్రాయపడ్డారు. ఎక్కడ ఎటువంటి మచ్చలేని వ్యక్తిపై ఉద్దేశపూర్వకంగా వైకాపా ప్రభుత్వం సిఐడి అధికారులను రెచ్చగొట్టి అరెస్టు చేయించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. మేధావులు, రాజకీయ పార్టీలన్నీ ఈ విషయంపై తీవ్రంగా స్పందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో సైకో పాలన నడుస్తుందనే దానికి ఇదే నిదర్శనం అని నవీన్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 10, సెప్టెంబరు 2023

# జీ20: ప్రజా భాగస్వామ్యంతో దౌత్య కార్యాచరణ

భారతదేశ జీ20 అధ్యక్షత ఎన్నో రకాలు విశిష్టమైనదిగా ఇప్పటికే రుజువయింది. ఈ హోదాలో వర్ధమాన దేశాల కీలక సమస్యలు-ప్రాథమ్యాలపై భారత్ నిశితంగా దృష్టి సారించింది. అలాగే దక్షిణార్ధగోళ దేశాల గళాన్ని గట్టిగా వినిపించింది. వాతావరణ కార్యాచరణ-నిధుల సమీకరణ, ఇంధన పరివర్తన, 'ఎస్‌డిజి' లక్ష్యాల సాధన, సాంకేతిక పరిజ్ఞాన పరివర్తన వగైరాలపై ఆకాంక్షలు పెంచింది. ఇవన్నీ అటుంచితే, సంబంధిత కార్యక్రమాలు-కార్యకలాపాలలో దేశవ్యాప్తంగా విస్తృత ప్రజా భాగస్వామ్యమే భారతదేశ జీ20 అధ్యక్ష పదవికి ఎనలేని విశిష్టతను ఆపాదించింది. ఆ మేరకు భారత అధ్యక్ష హోదా ప్రభుత్వంలో అత్యున్నత స్థాయిలకు పరిమితం కాలేదు. సరికదా... వివిధ రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల ప్రజానీకం చురుకైన భాగస్వామ్యం జీ20 కూటమిని నిజమైన ప్రజావేదికగా మార్చేసింది. భారతదేశ జీ20 అధ్యక్ష బాధ్యతల్లో భాగంగా దేశంలోని 60 నగరాల్లో నిర్వహించిన సుమారు 220 సదస్సులు, సమావేశాలకు దాదాపు 30,000 మంది ప్రతినిధులు హాజరయ్యారు. అదేవిధంగా అనుబంధ కార్యక్రమాల్లో 1,00,000 మందికిపైగా పాలుపంచుకున్నారు. మొత్తంమీద దేశం నలుమూలల నుంచి పౌరుల భాగస్వామ్యంతో జీ20 అనేక విధాలుగా ప్రజలతో మమేకమైంది. సంబంధిత మంత్రిత్వ శాఖలన్నీ ఈ కార్యక్రమాలు, కార్యకలాపాల్లో ఎంతో శ్రద్ధతో తమవంతు పాత్ర పోషించాయి. విద్యా మంత్రిత్వశాఖ ప్రజా భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలు నిర్వహించింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం సహా విభిన్న భాగస్వాముల ఉత్సాహభరిత చొరవను చవిచూసింది. రాష్ట్ర, జిల్లా, సమితి, పంచాయతీ, పాఠశాల దాకా వివిధ స్థాయిలలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వీటిద్వారా జీ20, జాతీయ విద్యా విధానం, ప్రాథమిక అభ్యాసం%--%గణిత పరిజ్ఞానంసహా భారత అధ్యక్ష పదవి కేంద్రంగాగల ప్రాధాన్యతలపై అవగాహన కల్పించబడింది. మొత్తంగా ఈ కార్యకలాపాలు, కార్యక్రమాల్లో 23.3 కోట్ల మంది సమష్టిగా పాల్గొన్నారు. వీరిలో 15.7 కోట్ల మంది విద్యార్థులు, 25.5 లక్షల మంది ఉపాధ్యాయులు, 51.1 లక్షల మంది పౌర సమాజ సభ్యులు కూడా ఉన్నారు. అయినప్పటికీ ప్రజా భాగస్వామ్యం అన్నది ఈ గణాంకాలన్నిటికన్నా గొప్పది. ఇందులో భాగంగా జీ20 విశ్వవిద్యాలయ అనుసంధానం కింద ఉపన్యాస పరంపర, పరస్పర ప్రయోగాత్మక జీ20 సమావేశాలు, విద్యా సంస్థలలో ప్రత్యేక జి%--%20 గోష్ఠులు, కీలక ఉత్సవాల్లో జీ20 పెవిలియన్ల ఏర్పాటు, క్విజ్%--%సెల్ఫీ పోటీలు సహా ఆకర్షణీయ ఛజీ 20 ఇండియా గాథల దాకా ఎన్నో ఆసక్తికర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వీటన్నిటిలో ప్రజానీకం విస్తృత స్థాయిలో పాల్గొనగా చర్చలు ఉత్సాహభరిత వాతావరణం నడుమ కొనసాగాయి. ప్రజల ప్రమేయానికి మరింత చోటు కల్పించడంలో జీ20 కార్యాచరణ బృందాలు తమవంతుగా వినూత్న మార్గాలు అనుసరించాయి. ముఖ్యంగా జీ20 మౌలిక సదుపాయాల బృందం జాతీయ యువదినోత్సవం సందర్భంగా జీ20 సైక్లథాన్, బైక్ ర్యాలీలను నిర్వహించింది. అంతేకాకుండా జీ20 అధ్యక్షత బాధ్యతల్లో భాగంగా సహకార సమాఖ్య వాదాన్ని భారత్ విభిన్న నమూనాలో ప్రదర్శించింది. ఈ మేరకు జీ20 ప్రతినిధులను స్వాగతించడంలో, స్థానికంగా/ప్రాంతీయంగా ఉత్సాహప్రోత్సాహాల సృష్టిలో, తమ సంప్రదాయాలు-విజయాలను ప్రదర్శనలో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు పరస్పరం పోటీపడ్డాయి. అనేక సందర్భాల్లో ఈ పోటీ పలు అభివృద్ధి పనులకు అవకాశం కల్పించింది. మణిపూర్‌లో లోక్తక్ సరస్సు పునరుద్ధరణ, ముంబైలో పట్టణ పారిశుధ్య కార్యక్రమాలు, లక్నోలో మౌలిక సదుపాయాల మెరుగుదల వంటివి ఇందుకు కొన్ని ఉదాహరణలు. ప్రపంచ యవనికపై స్వదేశీ సాంస్కృతిక వారసత్వం, శిల్పకళా నైపుణ్యం ప్రదర్శించడానికే కాకుండా విభిన్న వర్గాలకు ఉపాధి అవకాశాలు పెరగడంలోనూ ఈ సమన్వయం దోహదపడింది. చాలామంది ప్రతినిధులు 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' (ఒడిఒపి) వంటి కార్యక్రమాల ఔన్నత్యాన్ని ప్రత్యక్ష అనుభవంలోకి తెచ్చుకోవడంతోపాటు హస్తకళా ఉత్పత్తుల కేంద్రాలను సందర్శించగలిగారు. అంతేకాకుండా భారతదేశంలోని ఆకర్షణీయ సహజ ప్రకృతి దృశ్యాలు, శిల్పనిర్మాణ శోభ సమర్థంగా ఆవిష్కృతమయ్యాయి. కొవిడ్ అనంతరం పర్యాటక రంగంలో బలమైన పునరుజ్జీవనం ప్రస్ఫుటమైంది. ఆ మేరకు దేశవ్యాప్తంగా జీ20 కార్యక్రమాలు నిర్వహించిన తీరుతో ఒనగూడిన ఆర్థిక ప్రయోజనాలు ఇప్పుడిప్పుడే వెల్లడవుతున్నాయి. దేశవ్యాప్తంగా జీ20 కార్యకలాపాల నిర్వహణతో జాతీయంగా/అంతర్జాతీయంగానూ అనుభవ పూర్వక ప్రయోజనాలు కలిగేలా మేం కృషిచేశాం. మొత్తంమీద ప్రపంచం కోసం భారత్ సన్నద్ధత, భారతదేశం కోసం ప్రపంచ సన్నద్ధతకు ఈ కృషి దోహదం చేసిందని చెప్పవచ్చు. వివిధ కార్యాచరణ బృందాలు, చర్చల బృందాలు ప్రపంచ సమస్యలపై సామాజిక ఆసక్తితోపాటు నిబద్ధత సృష్టికి శక్తిమంతమైన వేదికను సమకూర్చాయి. శాస్త్రవిజ్ఞానం వంటి అంశాల్లో మనం ఎదుర్కొంటున్న కీలక సవాళ్లపై సహకారాత్మక ఆలోచనకు తోడ్పడ్డాయి. అలాగే కార్మికశక్తిపై పరస్పర ప్రయోజనం కోసం కార్యాచరణ బృందాల ద్వారా అనుభవ మార్పిడి అవకాశాలపై చర్చలు సాగాయి. మరోవైపు యువతరం%--%20 కార్యాచరణ బృందం ఎంతో ప్రభావవంతంగా కృషి చేయడమేగాక ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోదిచేయడంపై బలమైన సాక్ష్యమిచ్చింది. మొత్తం 1563 సమావేశాలలో 1,25,000 మందికిపైగా ప్రతినిధులు భారత జీ20 అధ్యక్షతను మరింత శక్తిమంతం చేశారు. ఇక ఒక్క సివిల్%--%20 బృందం ప్రపంచవ్యాప్తంగా 45 లక్షల మందిని భాగస్వాములను చేయగలిగింది. జీ20 ప్రక్రియలో సామాజిక మాధ్యమ వేదికలు కీలక సాధనాలయ్యాయి. పౌరులలో ఉత్సాహం రగల్చడం, ప్రజల మధ్య చర్చలకు తోడ్పడటం వగైరా చర్యలతో 14 ట్రిలియన్ సామాజిక మాధ్యమ ముద్రలు ఏర్పడ్డాయి. ప్రజా భాగస్వామ్యానికి సంబంధించి రెండు ప్రపంచ రికార్డులు నమోదయ్యాయి. వారణాసిలో నిర్వహిచిన జీ20 క్విజ్‌లో 800 పాఠశాలల నుంచి 1.25 లక్షల మంది విద్యార్థులు పాల్గొనడం ఇందులో ఒకటి. అలాగే 450 మంది లాంబనీ చేతివృత్తులవారు తమ నైపుణ్యాన్ని హస్తకళా కౌశలాన్ని ప్రదర్శించారు. ఈ మేరకు వారు 1,800 ప్రత్యేక కుట్లు-అల్లికల ఉత్పత్తులతో అద్భుత కళాఖండాలను సృష్టించారు. భారత జీ20 అధ్యక్షత ప్రపంచ సామూహిక భవిష్యత్తు సంబంధిత ఇతివృత్తాల ఆధారంగా విస్తృత సంభాషణలు, చర్చాగోష్ఠులు వంటివాటికి వేదిక సమకూర్చింది. వీటిలో అంతర్జాతీయ సమాజం నుంచి వచ్చే ఆచరణీయ సందేశం ద్వారా మాత్రమే ఇతర సమాజాలు నేర్చుకోవడమన్నది ఒక లక్ష్యం. మన దైనందిన కార్యకలాపాల్లో పర్యావరణ అనుకూల మార్పులు చేసుకునే జీవనశైలి (పర్యావరణం కోసం జీవనశైలి-లైఫ్) ఇందుకు ఒక ఉదాహరణ. అదేవిధంగా డిజిటల్ సేవా ప్రదానంపై విస్తృత అవగాహన కల్పన మన రోజువారీ లావాదేవీలలో డిజిటల్ సౌకర్యం మెరుగుదలకు తోడ్పడుతుంది.

# ఈ 'ఏక ఎన్నిక' ఎవరికోసం?

పాతఆలోచనలు కొత్త ప్రభాతాలుగా పరిణమిస్తాయా? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘటనాఘటన సమర్థుడు. సార్వత్రిక ఎన్నికలు ఆసన్నమవుతున్న తరుణంలో ప్రతిపక్షాలు సంఘటితమవడం, భద్ర భవిష్యత్తుకు కొత్తదారిని అన్వేషించేలా ఆయనను పురిగొల్పింది. ఫలితమే 'ఒకే దేశం, ఒకేసారి ఎన్నికల నిర్వహణ' ప్రతిపాదన. వెంటాడుతోన్న అదానీ వివాదంలో కొత్త వాస్తవాలు బహిర్గతమైన రోజున, న్యూఢిల్లీలో జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనే ఆలోచనను చైనా అధ్యక్షుడు జిన్‌సింగ్ విరమించుకున్న వేళ, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి ముంబైలో సమావేశమవుతున్న సందర్భాన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ప్రకటించడమూ, వెన్వెంటనే సకల చట్ట సభలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ అంశాన్ని పరిశీలించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించడమూ వార్తా జగత్తులో సర్వమూ తానేగా ఉండడంలో నరేంద్ర మోదీ అసాధారణ నేర్పును సూచించడంలేదూ? అవును, ఆయన ఘటనాఘటన సమర్థుడు. పార్లమెంటు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడమనేది నిజానికి ఒక పాత ఆలోచన. భారతీయ జనతా పార్టీ సరిగ్గా ఐదేళ్ల క్రితం 'జాతీయ ప్రయోజనాలను' దృష్టిలో ఉంచుకుని 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' ప్రతిపాదనను పరిశీలించాలని ఇప్పుడు హోంమంత్రిగా ఉన్న నాటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా 2018 ఆగస్టులో భారత న్యాయసంఘం (లా కమిషన్)కు లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఒకేసారి ఎన్నికలను రెండు దశలలో నిర్వహించాలని 2015లో పార్లమెంటరీ స్థాయీ సంఘం ఒకటి సిఫారసు చేసింది. ఏక కాలంలో ఎన్నికల నిర్వహణ ప్రతిపాదనను 2018లో నీతీఆయోగ్ చర్చా పత్రం ఒకటి సంపూర్ణంగా సమర్థించింది. అయితే బీజేపీ యేతర పార్టీలు సమర్థించకపోవడంతో ఆ ప్రతిపాదన ఒక ఆలోచనగానే మిగిలిపోయింది. 2018లో కంటే 2023లో భిన్న పరిస్థితులు ఉన్నాయా? పాత ఎజెండాను సరికొత్తగా ప్రతిపాదించడం మాత్రమేనా ప్రధాని సంకల్పించిన జమిలి ఎన్నికల నిర్వహణ? సకల చట్ట సభలకు ఏక కాలంలో ఎన్నికల నిర్వహణ ఆలోచనను మోదీ సర్కార్ తలకెత్తుకోవడం వెనుక నాలుగు కారణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సదా పతాక శీర్షికలలో ఉంటూ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలన్న మోదీ ఆరాటం ఆ కారణాలలో మొట్టమొదటిది. దేశంలో ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రంలో లేదా వివిధ రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించవలసి రావడంలో ఉన్న అమిత వ్యయ భారం, పాలనకు అవరోధాలు అన్నీ ఇన్నీ కావన్న విషయమై సమాజాన్ని ప్రభావితం చేయగల మధ్యతరగతి ప్రజలలో ఒక నిర్మాణాత్మక బహిరంగ చర్చను ప్రేరేపించడం రెండో కారణం. ప్రధాని మోదీ ఇప్పటికే 'ఉచితాల' సంస్కృతిపై ఇటువంటి బహిరంగ చర్చను ప్రోత్సహిస్తున్నారు. ఎన్నికలలో స్వప్రయోజనాలకోసం పార్టీలు, అభ్యర్థులు పోటా పోటీగా ఓటర్లకు 'ఉచితాల'పై అభయమివ్వడం ఆర్థిక క్రమశిక్షణకు పూర్తిగా విరుద్ధమని ప్రధానమంత్రి హెచ్చరించారు. ప్రతిపక్షాల ప్రభుత్వాలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ ఆర్థిక క్రమశిక్షణకు తిలోదకాలు




వదులుతున్నాయని ప్రధాని మోదీ ఒక పక్క విమర్శి?స్తుండగా మరో పక్క ఆయన పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వాలే విచక్షణారహితంగా ఓటర్లను నానా ప్రలోభాలకు గురి చేస్తున్నాయి. గత కొద్ది నెలలుగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తుండడమే అందుకొక ఉదాహరణగా చెప్పితీరాలి. సమర్థ పాలననందించగల నాయకుడు నరేంద్ర మోదీ ఒక్కరే అన్న అంశానికి ఎనలేని ప్రాధాన్యమివ్వడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలన్న బీజేపీ ఆరాటం మరొక కారణం. ఒక దశాబ్ద కాలంగా జాతీయ అధికార పార్టీ ప్రతీ ఎన్నికను ఒక నాయకత్వ పోటీగా ప్రజల ముందుకు తీసుకెళుతోంది. 'మోదీకి దీటైన ప్రత్యర్థి ఎవరు?' అని ప్రశ్నిస్తూ ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తోంది. సార్వత్రిక ఎన్నికలైనా, శాసనసభ ఎన్నికలైనా, చివరకు స్థానిక మునిసిపల్ ఎన్నికలైనా ప్రధానమంత్రి పేరిట ఓట్లను అడగడం బీజేపీకి పరిపాటి అయిపోయింది. మోదీ ప్రజాకర్షణ శక్తిని ఒక రాజకీయ 'బ్రహ్మాస్త్రం'గా బీజేపీ ఉపయోగించుకొంటోంది. అయితే మోదీ ఆకర్షణ శక్తికి పరిమితులు ఉన్నాయని ఇటీవలి శాసనసభ ఎన్నికల ?ఫలితాలు స్పష్టం చేశాయి. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లలో బీజేపీ ప్రభుత్వాలు అపజయం పాలయ్యాయి. 'డబుల్ ఇంజిన్' కథనాలను ఓటర్లు విశ్వసించలేదు. కమలానికి ఓటు వేయడం తన నాయకత్వంలో విశ్వాసాన్ని పునరుద్ఘాటించడమేనని ఆ రెండు రాష్ట్రాలలోనూ ప్రధాని మోదీ మరీ మరీ ప్రచారం చేశారు ఆయన మాటలకు మన్నన లభించలేదు. బీజేపీని తిరస్కరించడమేకాదు, కాంగ్రెస్ పార్టీకే ఆ రెండు రాష్ట్రాల ఓటర్లు పట్టం కట్టారు. ఈ అపజయాలు మోదీ పార్టీకి పెనుఘాతాలే అనడంలో సందేహం లేదు. నిజానికి 2019 సార్వత్రిక ఎన్నికలలో మోదీ నాయకత్వానికి మద్దతుగా బీజేపీకి ఓటు వేసిన ఓటర్లు, ఆ తరువాత వివిధ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఆ జాతీయ పక్షానికి వ్యతిరేకంగా ఓటు వేయడం జరుగుతోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యతిరేకత, ఇతర స్థానిక అంశాలు ఆ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నాయి. ఈ వాస్తవం దృష్ట్యానే పార్లమెంటు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న నిర్ణయానికి మోదీ సర్కార్ వచ్చి ఉంటుందనడంలో సందేహం లేదు. గతంలో మాదిరిగా సార్వత్రిక, శాసనసభ ఎన్నికలను యథాప్రకారం నిర్వహిస్తే మోదీ ప్రజాకర్షణ అంశాన్ని తమకు అనుకూలంగా ఉపయోగించుకోలేమని బీజేపీ భావిస్తోంది. 1999-2014 సంవత్సరాల మధ్య వివిధ ఎన్నికల గణాంకాలను నిశితంగా పరిశీలిస్తే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించినప్పుడు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీని 77 శాతం నియోజకవర్గాలలో ఎన్నుకున్నారు. ఆరు నెలల వ్యవధితో ఎన్నికలు నిర్వహించినప్పుడు కేవలం 61 శాతం నియోజకవర్గాలలో ఒకే పార్టీని ఎన్నుకోవడం జరిగింది. దేశ పాలనా వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వ ప్రాబల్యాన్ని మరింతగా పెంపొందించాలన్న ఆకాంక్ష ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ ప్రతిపాదనకు నాలుగో కారణంగా చెప్పవచ్చు. ఇది చాలా మందిని అమితంగా కలవరపరుస్తోంది. అసలు రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చే లక్ష్యమేదో ఈ ప్రతిపాదన వెనుక ఉందనే భయాందోళనలు బాగా వ్యక్తమవుతున్నాయి. కేంద్రం, రాష్ట్రాల మధ్య రాజ్యాంగ బద్ధమైన సంబంధాల కార్యచట్రాన్ని మార్చివేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తూ వస్తున్నాయి. ప్రధానమంత్రి కాక ముందు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నరేంద్ర మోదీ 'సహకార సమాఖ్య వాదం' గురించి పదేపదే మాట్లాడుతుంటారు. అయితే ఆయన అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనేది ఒక వాస్తవం. నోట్ల రద్దు, కొత్త సాగు చట్టాల, వస్తు సేవల పన్ను నష్ట పరిహారాల వివాదాలు, జాతీయ విద్యా విధానం, కొవిడ్ లాక్‌డౌన్, జాతీయ భాషగా హిందీకి ప్రాధాన్యమివ్వడం ఇత్యాది అంశాలలో ఏకాభిప్రాయాన్ని సాధించడానికి బదులుగా తన నిర్ణయాన్ని రాష్ట్రాలు ఆమోదించేలా చేసేందుకే మోదీ సర్కార్ ప్రయత్నించింది. కేంద్ర ప్రభుత్వ ప్రాబల్యాన్ని పెంపొందించడానికి ఏకపక్షంగా ప్రయత్నించడం నిజమైన సంస్కరణలకు పెద్ద అవరోధమవుతోంది. కొత్త సాగుచట్టాలను అంతిమంగా ఉపసంహరించుకోవల్సిరావడమే అందుకొక నిదర్శనం. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే ఇప్పుడు దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలలో బీజేపీయేతర, ఎన్డీఏ యేతర ప్రభుత్వాలు ఉన్నాయి. మన పరిపాలనా పద్ధతుల్లో వైవిధ్యాన్ని అవి ప్రతిబింబిస్తున్నాయి. అయితే ఒకే దేశం, ఒకే నాయకుడు అన్న నిరంతర ఘోష ఆ అద్వితీయ వాస్తవాన్ని అస్పష్టం చేస్తోంది. అర్థరహితంగా కూడా చేస్తుందేమో? ఈ రాష్ట్ర ప్రభుత్వాలలో అనేకం ప్రాంతీయ పార్టీల ఆధిపత్యంలో ఉన్నాయి. మరి వాటికి, జాతీయ పార్టీలకు ఉన్నట్టుగా తరచు ఎన్నికల బెడదను ఎదుర్కోవాల్సిన అగత్యం లేదు. కనుకనే 'ఒకే దేశం, ఒకేసారి ఎన్నికలు' అన్న మోదీ సర్కార్ సంకల్పాన్ని పలు ప్రతిపక్షాలు సహజంగానే సందేహిస్తున్నాయి. భీతి చెందుతున్నాయి. ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. విపక్షాలు ఎందుకు భయపడుతున్నాయి? శాసనసభలను రద్దుచేసి, తదుపరి రాజకీయ కార్యాచరణ కాల క్రమాన్ని తమకు అనుకూలంగా ఉండేలా చేసుకోవడమనేది రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ ప్రతిపాదన అమలులోకి వస్తే, ఆ హక్కు ఒక్కసారిగా హరించుకుపోతుందని ప్రతిపక్షాలు, అవి నడుపుతున్న ప్రభుత్వాలు కలతచెందున్నాయి. ఇక ఒకేసారి ఎన్నికల నిర్వహణకు అవసరమైన శాసన నిర్మాణ ప్రక్రియను తమను సంప్రదించకుండానే ప్రారంభించి, ముగిస్తారనే శంక విపక్షాలను ఆగ్రహానికి గురి చేస్తోంది. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'ను సుస్థిర పాలనను సుసాధ్యం చేసే చిట్కాగా చెబుతున్నారు. ఇదొక అసంగతమైన వాదన. ఎందుకని? బీజేపీ ఇటీవలి సంవత్సరాలలో పార్టీలను చీల్చడం లేదా ఫిరాయింపులను ప్రోత్సహించడం ద్వారా ప్రతిపక్షాల ప్రభుత్వాలను పడగొట్టింది. ప్రతి ఐదేళ్లకూ పార్లమెంటు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ అన్న అవాస్తవిక ఆలోచన నిక్కమైన ప్రజాస్వామిక వ్యవస్థ, విలువలను పెంపొందించలేదు. రాష్ట్ర ప్రభుత్వాల అధికార పరిధులను, రాజ్యాంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని మరింతగా గౌరవిస్తూ, ఎన్నికల సందర్భంలోనూ, ఎన్నికల అనంతరమూ సమాన అవకాశాలను కల్పించేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నించినప్పుడే అసలైన ప్రజాతంత్రం వర్ధిల్లుతుంది. ధన బలాన్ని దుర్వినియోగపరచడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిర్నిరోధంగా ఆచరణలోకి తీసుకువచ్చే సంకల్పం లోపించడం వల్ల ఎన్నికల ప్రక్రియ బలహీనపడడం లేదూ? నిజానికి దేశ పాలనా విధానాల నిర్ణేతలు ఈ అపసవ్య పరిణామాలపైనే జరూరుగా చర్చించవలసిన అవసరం ఉన్నది.

# రెక్కల గుర్రం...

కొన్నాళ్లే ఉంటాయి
ఈ క్షణాలు
మిడిసిపడుతూ ఎగిరి పడుతూ
విర్రవీగుతూ
ఈ అధికార కిరీటాలు ధగధగలాడుతూ
ఈ అహంకార భుజకీర్తులు వెలిగిపోతూ
ఏ చరిత్ర పుటలు ఏ కీర్తి చంద్రికలు
ఎంతవరకు తలదన్ని నడుస్తాయి
కాలాన్ని వీపున గట్టుకున్న సద్ది మూటలా
సాగే కొద్దీ భారమైపోయి
ఒక్కో గడియ కరిగి
ఒక్కో మెతుకు రాలి
కాళ్ళు విరిగిన పడవ
చూపు తెగిన చుక్కాని
తీరం తెలియదు
ఏ దిక్కు తానున్నట్టు ప్రకటించదు
మధ్యమధ్య రాకాసి అలలు
అలలు సంహరించే ఆయుధం లేదు
చేతిలో
దగ్ధమవుతున్న అడవుల్లా
దుఃఖపు పెనుమంటలు
ఆవరించిన శ్మశానాల్లా
దొర్లి దొర్లి ఏడుస్తున్నాయి కాంక్షలు
ఒకటి దూరమై మరొకటి దగ్గర అయినట్టు
ఒక్కోసారి అన్ని దూరంగా
జరిగిపోయినట్టు
ప్రపంచమంతా గుప్పెడు మట్టిగా మారి
ఊపిరి సొరంగాలను కప్పేసినట్టు
రాత్రులు గుడ్డి గుర్రాలుగా
పరిగెడుతున్నాయి
నిశ్శబ్ద స్వప్నాలు
మహా విస్ఫోటనాలుగా వినిపిస్తున్నాయి
నిషిద్ధ వచనాలు సజీవ వాక్యాలుగా
నిలిచిపోతున్నాయి
పయనమై సాగే పక్షుల గుంపులా
ముసురు కప్పుతున్న మబ్బుల్లా జీవితం
చీకటి పడుతుంది
అది శూన్యంలా ఉంటుంది



ఇక
ఎప్పటిలాగే తెల్లరుతుందా రేపు ఉదయం
వీధిలో కుక్క విశ్వాసంగానే తోక
ఆడిస్తుందా
పిడస ముద్ద పెట్టినందుకు
కాలం విశ్వాస ఘాతకిగానే మిగులుతుందా
మరణం మరింత దగ్గరవుతున్నట్టు
కొత్తగాలి వీస్తుంది సమాధుల మీదుగా...

**- లోసారి సుధాకర్**

## గడప గడపకు మన ప్రభుత్వం



రైల్వే కోడూరు ప్రజా పాలన ప్రతినిధి: :అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఉదయం రైల్వేకోడూరు మండలం పరిధిలోని కె.బుడుగుంటపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని కన్నె గుట్టఎస్టీ కాలనీ నందు జగనన్న ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల నుంచి వస్తున్న విన్నతులను, సమస్యలను అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కార దిశగా చర్చిస్తూ, పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధ్వజ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,జెడ్పీటీసీ రత్నమ్మ, ఉప సర్పంచ్ తోట శివ సాయి,సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ తోట శివ సాయి,రామకృష్ణయ్య, రవుఫ్, స్థానిక నాయకులు సూరి, సిద్దయ్య, ప్రసాద్ రెడ్డి, గణేష్,ఎంపీడీవో జాషువా, సచివాలయ అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎండిసి ఎండికి మొరపెట్టుకున్న అగ్రహారం ప్రజలు




రైల్వే కోడూరు:ప్రజా పాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట %ఖుజూఎంఎ% మైనింగ్ నుండి వస్తున్న కాలుష్యాన్ని అనారోగ్యం పాలవుతున్నాము ఈ గన్నిలో తవ్వకాలు వల్ల వస్తున్న దుమ్ము ధూళి బ్లాస్టింగ్ శబ్దాలు వల్ల మేము చాలా ఇబ్బంది పడుతున్నాము మా ఆరోగ్యం దెబ్బతింటున్నాయి మాకు పరిష్కారం చూపండి అని అగ్రహారం వాసులు ఎండి వెంకట్ రెడ్డి గారికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విన్నమించుకోవడం జరిగినది వెంకట్ రెడ్డి గారు ఆ విషయానికి సానుకూలంగా స్పందించి నేను త్వరలో పరిష్కారం చూపుతానని చెప్పడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అగ్రహారం గ్రామ స్తుడు నవీన్ స్వామి విలేకరులకు చెప్పడం జరిగినది

## చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం అక్రమం, అన్యాయం : చమర్తి జగన్ రాజు



రాజంపేట :ప్రజా పాలన ప్రతినిధి: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా శనివారం రాజంపేట పట్టణంలో టిడిపి రాజంపేట సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్ రాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత నాయకులు, అభిమానులు ఆందోళన కు దిగారు. బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కు చేరుకొని నల్లబ్యాడ్జిలు ధరించి కడప-తిరుపతి జాతీయ ప్రధాన రహదారి పై బైయిఠాయించి సీఎం డౌన్ డౌన్, సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.పట్టణ పోలీసులు అక్కడికి చేరుకుని నిరసన చేస్తున్న టిడిపి సీనియర్ నేత, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్ రాజును, కల్లుగీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, టిడిపి మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమ కుమారి తోపాటు మరికొంత మంది టిడిపి నాయకులను, కార్యకర్తలను అడ్డుకున్నారు. దీంతో కాసేపు పోలీసులకు టిడిపి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు ఎట్టకేలకు జగన్ రాజు తోపాటు అక్కడ ఉన్న టిడిపి నేతలను అరెస్ట్ చేసి బలవంతంగా కారు ఎక్కించి మన్నూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై జగన్ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేయడం అన్యాయం, అక్రమం అని టిడిపి రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్ రాజు ఆరోపించారు. అక్రమ కేసులకు తమ అధినేత చంద్రాబాబు నాయుడు భయపడరన్నారు. తమ అధినేత చంద్రబాబు నాయుడు గారిని విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మచ్చలేని ఓ పెద్దమనిషి పై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టాలని చేస్తున్న ఈ సైకో ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలల్లో ప్రజలే ఓటు రూపంలో తరిమి కొడతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## చింతల ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీని ప్రారంభించిన హీరోయిన్ అనన్య నాగళ్ల




విజయవాడ,ప్రజా పాలన ప్రతినిధి: కానూరులో నూతనంగా ఏర్పాటు చేసిన చింతలా ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీని వకీల్ సాబ్ ఫేమ్ అనన్య నాగళ్ళ లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని అలాంటి వారి కోసం ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రారంభించడం ఎంతో శుభపరిణామని ఈ సందర్భంగా హీరోయిన్ అనన్య పేర్కొన్నారు. విదేశాల్లో విద్యకు చింతల ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఉత్తమ ఎంపిక అని ఆమె వెల్లడించారు. అనంతరం, నిర్వాహకులు సాయి కుమార్ మాట్లాడుతూ నగర విద్యార్థినీ విద్యార్థుల కోసం చింతల ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ని ప్రారంభించినట్లు తెలిపారు. విదేశాలలో చదువుకోవాలనుకునే విద్యార్థిని విద్యార్థుల కోసం తమ సంస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఏ కళాశాలలో ఏ కోర్స్ చేయాలో, తెలియక విద్యార్థులు సతమతమవుతుంటారని కొంతమంది మోసానికి కూడా గురవుతున్నారని ఆయన చెప్పారు. నామమాత్రపు రుసుముతో విద్యార్థినీ విద్యార్థులు విదేశాల్లో చదువు కునే అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నూతన వధూవరులకు డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం బహుకరణ

**పివి రావు మాల మహానాడు ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు**



పెనమలూరు ప్రజా పాలన ప్రతినిధి :మాల మహానాడు ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు కంకిపాడు మండలంలోని కుందేరు గ్రామంలో శనివారం ఒక వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు వల్లే ఆనంద సాగర్ సంధ్య లను ఆశీర్వదించి ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని నూతన వధూవరులకు బహుకరించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో రాజు మాట్లాడుతూ బహుజనులు రాజ్యాధికార దిశగా పయనించాలని అందుకు అంబేద్కర్ గారి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అలాగే ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగం మరియు అంబేద్కర్ చిత్రపటం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్రె చిట్టిబాబు, బొంతు వసంత్, గోసాల ప్రసాద్ బాబు, సరిహద్దు ఆంటోని , మారుమూడి రాంబాబు, నిమ్మగడ్డ వెంగళరావు, కొత్తూరు ప్రకాష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడలో హైటెన్షన్..

(మొదటి పేజీ తరువాయి)

ఒకవేళ సమయం మించి పోతే జడ్జి నివాసంలో చంద్రబాబును ప్రవేశ పెట్టే అవకాశం ఉందని సమాచారం.

**సిట్ ఆఫీస్‌లో చంద్రబాబును కలిసిన లోకేష్, భువనేశ్వరి**

సిట్ కార్యాలయంలోకి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేష్‌ను అధికారులు అనుమతించారు. లోకేష్ తన తల్లి భువనేశ్వరిని వెంటపెట్టుకొని సిట్ కార్యాలయంలో ఉన్న చంద్రబాబును కలిశారు. రిమాండ్ రిపోర్ట్ తయారు చేయడం ఆలస్యం కావడంతో ఈలోపు చంద్రబాబును కలిసేందుకు భువనేశ్వరి, లోకేష్‌చంద్రబాబును అరెస్ట్ చేసిన పోలీసులు కుంచనపల్లిలోని సిట్ కార్యాలయానికి తరలించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి అధికారులు పేపర్ వర్క్ పనిని పూర్తి చేస్తున్నారు. చంద్రబాబును అరెస్ట్ చేయడంతో దారి పొడుగూత నిరసన తెలిపిన వారిపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీ చార్జ్ చేశారు. నిరసనకారులకు గాయాలయ్యాయి. మరో గంటలో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి చంద్రబాబును వైద్య పరీక్షల కోసం తీసుకెళ్లనున్నారు. వైద్య పరీక్షల అనంతరం చంద్రబాబును అధికారులు కోర్టులో హాజరు పరచనున్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అక్రమం



నూజివీడు,సెప్టెంబర్ 09, ప్రజాపాలన ప్రతినిధి: టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమ చర్యగా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు అన్నారు. నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణులతో కలిసి శనివారం నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కాపా మాట్లాడుతూ ఎంతో అనుభవం కలిగిన రాజకీయ నేతగా దేశ, విదేశాలలో ఖ్యాతి గడించిన చంద్రబాబును అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడం దారుణం అన్నారు. పూర్తిగా అవినీతిలో కూరుకుపోయి ప్రజలను మోసగించి ఓట్లు దండుకొని ముఖ్యమంత్రి సీట్లో కూర్చొని, కుట్రలు పన్నితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. క్రమశిక్షణ గల నీతివంతమైన పార్టీగా తెలుగుదేశం పార్టీ పేదల అభ్యున్నతే ధ్యేయంగా సాగుతున్నట్లు చెప్పారు. అవినీతి మరక అంటని కొద్ది మంది నాయకులలో నారా చంద్రబాబు నాయుడు ముందు వరుసలో ఉంటారని చెప్పారు. డాక్టర్ వైయస్సార్ ఎన్నో కేసులు పెట్టి నిరూపించలేక ఊరుకున్నారని, ప్రపంచంలో ఏ ఒక్కరూ చంద్రబాబుకు అవినీతి మరక అంటించలేరని స్పష్టం చేశారు. చంద్రబాబును విడుదల చేసే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయి కాపా అన్నారు.

## కార్మికునికి ఆపన్న హస్తం



బాపట్ల ప్రజాపాలన రూరల్, సెప్టెంబర్ 09: కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల పట్టణం దేవుడుమాన్యం లో కీర్తి గోపి అనే యువకుడు కి కంటి చూపు తక్కువగా ఉండటంతో నివాసంలోనే ఉంటున్నాడని, కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో తెలిసిన వారి వద్ద కులి పనికి వెళ్లి నడుస్తూ కింద పడి తోంటి విరగడం తో వైద్యం చేయించిన సరికాకపోవడంతో మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం ఆర్గనైజేషన్ నుండి బాధితులకు రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంతో అల్లాడుతున్న కుటుంబాల వారికి చేదోడుగా నిలిచేందుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో అనేక ఇబ్బందులు పడుతున్న వారికి సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ వృధాగా చేసే ఖర్చులు పేదవారికి కొంత ఆర్థిక సహకారాలు అందించి ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. వైద్యం చేయించుకోవడానికి ఎదురుచూస్తున్న కీర్తి గోపికి పలువురు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, ట్రేజరర్ జోగి సువర్ణ రాజు, చల్లా శ్రీనివాసరావు, బీమా కోటేశ్వరరావు, యాశం రాజ రమేష్, కోటికలపూడి జయరాం, నరాలశెట్టి నాగరాజు, విన్నకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జాతియనాయకులు చంద్రబాబు అరెస్టుపై వెల్లువెత్తిన నిరసనలు



కంచికచర్ల సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై కంచికచర్ల మండల టిడిపి పార్టీ అ ధ్యక్షులు కోగంటి బాబు పిలుపుమేరకు పెద్దఎత్తున కంచికచర్ల పట్టణంలో నిరసనలు శనివారం వెల్లువె త్తాయి. పోలీసు లు అరెస్టు చేసిన టిడిపి నాయకుల ను కార్యకర్తలు వెంటనే విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట టిడిపి నాయకులు కార్యకర్తలు కొద్దిసే పు నినాదాలు చేశారు. అనంతరం జాతీయ రహదారి పై టిడిపి శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో తోపాటు తమ నిరసనలు వ్యక్తపరిచారు. అరెస్టు అ యిన వారిలో గుర్రం. రామకృష్ణ, వెూరకొండ. ఏడుకొండలు,ఎంపరాల.వెంకటేశ్వరరావు,గుత్తా.ఓంకార్,అల్లడి.కోటేశ్వరరావు, తాడపనేని లక్ష్మీనారాయణ రొంపి చర్ల శ్యాముషేక్ జానీ నంబూరు దుర్గారావు బాణావ త్ సైదులు గోగినేని శ్రీనివాసరావు షేక్ మస్తాన్ పఠా న్ బాజీ ఖాన్ నాగవరపు స్వామి మాణిక్యాలరావు కో పూరుపని ప్రదీప్ పలు గ్రామాల నాయకులు కార్యక ర్తలు తదితరులు ఉన్నారు

## తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం



కార్వేటినగరం సెప్టెంబర్ 9 (ప్రజా పాలన): కార్వేటినగరం మండలం లో తెదేపా నాయకులు తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలుగు తమ్ముళ్లు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసనలు తెలియజేయగా పోలీసులు తెలుగు తమ్ముళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెదేపా బాధ్యులు డాక్టర్ థామస్ కార్వేటినగరం పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని ఆయన మాట్లాడుతూ 74 సంవత్సరాల మా నాయకుడు చంద్రబాబునాయుడు ని 40 సంవత్సరాల రాజకీయంలో తాను ఎప్పుడు సంపాదన కోసం , స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయం చేయలేదని , ప్రజాభివృద్ధికి నిత్యం పాటుపడ్డారని , ప్రధానమంత్రి స్థాయిలో అర్హత కలిగి ఉన్న మా నాయకుడిని తప్పుడు కేసులతో ఇలా నిర్బంధించడం భావ్యం కాదని , రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దాన్ని గుర్తించుకొని కక్ష సాధింపు ధోరణిని మానుకోవాలని , తమ నాయకుడు అరెస్టయినా తామందరూ శాంతియుతంగానే నిరసనలు తెలియజేస్తున్నామని అది మా నాయకుడు మాకు నేర్పిన క్రమశిక్షణ అని చెబుతూ పోలీసులు తెదేపా కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తూ కేసులను నమోదు చేయవద్దని తెలిపారు.

# దొంగలకే దొంగ .. చంద్రబాబు

**సూత్రధారి.. పాత్రధారి... నేత్రదారి... చంద్రబాబు.**
**330 కోట్ల రూపాయలు దోచుకున్న చంద్రబాబు.**
**జపాన్ కంపెనీ పేరుతో మాయాజాలం**
**కోట్ల రూపాయల స్కాం చంద్రబాబు కనుసైగ లోనే.**
**నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి.**




పల్నాడు జిల్లా . నరసరావుపేట.. సెప్టెంబర్ 9 (ప్రజా పాలన ప్రతినిధి.): సూత్రధారి పాత్రధారి నేత్రదారి చంద్రబాబు అని 330 కోట్ల రూపాయలు దోచుకుని జపాన్ కంపెనీల పేరుతో మాయ చేసి కోట్ల రూపాయలు దోచుకున్నాడని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఘాటుగా విమర్శించారు శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2014- 2015 సంవత్సరంలో సేమన్స్ కంపెనీతో లాలూచీపడి తెలుగుదేశం పార్టీ హయాంలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా కోట్ల రూపాయల దోచుకున్నారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేయటంతో తెలుగుదేశం నాయకులు హడావిడి చేసి చంద్రబాబుకు సంబంధం లేదంటూ ప్రకటన చేస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ లో టెన్ రాష్ట్ర ప్రభుత్వం వాటా 90% జపాన్ కంపెనీ ల వాటాగా ఏర్పాటు చేసి దొంగ ఎం ఓ వి ని సృష్టించారని తెలిపారు. సిఐడి పోలీసులు అరెస్టు చేసి విజయవాడ సిఐడి కోర్టులో హాజరపరుస్తున్నారని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం అప్పటి చీఫ్ సెక్రటరీ 370 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపినట్లు అన్నారు. 90 కోట్ల ఖర్చుతో 290 కోట్ల రూపాయలను సెల్ కంపెనీలకు వికాన్ అనే చంద్రబాబు బినామీ చంద్రబాబు ఖాతాకి జమ చేసినట్లు తెలిపారు .అప్పటి మంత్రులు చంద్రబాబు కలిసి ఈ వ్యవహారం నడిపినట్లు తెలిపారు. ఏ వన్ ముద్దాయి చంద్రబాబునాని అన్నారు. సిబిఐ అధికారులు ఇప్పటికే చంద్రబాబు ప్రభుత్వం లో ఉన్న ఐఏఎస్ అధికారుల స్టేట్మెంట్ కూడా రికార్డ్ చేసినట్లు తెలిపారు.

ఎఫ్ ఐ ఆర్ అంటే ప్రాథమిక సమాచారమేనని అని అన్నారు జగన్ కావాలని చంద్రబాబు పై కేసు పెడుతున్నారని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. చంద్రబాబు నిజంగా తప్పు చేయకపోతే పిఏను అతని అనుచరులని అమెరికా దుబాయి కి ఎందుకు పంపించారని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీములో ప్రథమ ముద్దాయి చంద్రబాబు అయిన ని అన్నారు 118 కోట్ల రూపాయలు దోచుకున్నాడని ఐటీ నోటీసులు కూడా చంద్రబాబు అందుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు కందుల ఎజ్రా , సుజాత పాల్, రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణ, ఫాతిమా తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నరసరావుపేటలో చదలవాడ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి.): చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. శనివారం నరసరావుపేటలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం. జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన ర్యాలీ పోలీసులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ని అక్రమంగా అరెస్టు చేసినందుకు ఖండిస్తూ నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారి ఆధ్వర్యంలో గుంటూరు కర్నూలు రహదారిపై నిరసన వ్యక్తపరిచి గడియార స్తంభం అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీ చేపట్టి అంబేద్కర్ గారికి వినతి పత్రం ఇచ్చిన నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమం నిర్వహించారు.

## చంద్రబాబు నేరం చేశాడు కనుకనే అరెస్ట్: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి చంద్రబా బు అరెస్ట్ విషయంపై స్థానిక ఎమ్మెల్యే మొండితోక జ గన్మోహన్ రావు పత్రికా ముఖంగా మాట్లాడుతూస్కిల్ డెవలప్మెంట్ నిధులను షెల్ కంపెనీలు ఏర్పాటుచేసి దోచుకున్న కేసులో సిఐడి దర్యాప్తు పారదర్శకంగా జ రుగుతుందన్నారుకక్ష సాధింపు చర్యలకు తావులేద న్నారు. చంద్రబాబు నేరం చేశాడు కనుకే తాను అరె స్టు అవుతానని ముందే చెప్పాడన్నారు గతంలో చం ద్రబా బు ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ నిధుల గోల్ మాల్ విషయంపై మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశా ల్లో పూర్తిస్థాయిలో చర్చించడం జరిగిందన్నారుచట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది పూర్తి ఆధా రాలతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా హైవే దిగ్బంధం చేసిన తెలుగు తమ్ముళ్లు

నందిగామ సెప్టెంబర్ 9 ప్రజా పాలన ప్రతినిధి తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసనగా నందిగామ ప్రాంతంలో నిరసనజ్వా లలు బగ్గుమన్నాయి అరెస్ట్ కు నిరసనగా తెలుగు తమ్ముళ్లు నేషనల్ హైవే 65 మునగచర్ల వద్ద దిగ్బం ధనం చేసి నిరసన తెలియజేశారు దీనివల్ల వాహనా ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందిఎక్కడి కక్కడ వాహనాలు స్తంభించడంతో రంగప్రవేశం చేసిన పోలీసులుతోపులాటలుల,ఉద్రిక్త వాతావరణంలో పో లీసు వాహనాల్లోకి తెదేపా శ్రేణులను ఎక్కించి పోలీస్ స్టేషన్లకు తరలించారుతక్షణమే చంద్రబాబు నాయు డు ని విడుదల చేయాలని తెదేపా శ్రేణుల డిమాండ్ చేశారు

## వర్గీకరణ చట్టబద్ధత కల్పించి... బిజెపి ఇచ్చిన మాటను నెరవేర్చాలి

**ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింహారావు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 9 (ప్రజా పాలన ప్రతినిధి.): వర్గీకరణ చట్టబద్ధత కల్పించి బిజెపి ఇచ్చిన మాటను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింహారావు మాదిగ అన్నారు. శనివారం వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలంటే శుక్రవారం నుంచి ప్రారంభించిన నిరాహార దీక్ష శనివారం దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షులు నరసింహారావు మాదిగ మాట్లాడుతూ ఈనెల 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తే మాదిగ మాదిగ ఉపకళాలు బాగుపడతాయని అన్నారు ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చారని బిజెపి ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాల గడుస్తున్న వర్గీకరణ విషయంలో మౌనంగా ఉండటం బాధాకరమని అన్నారు ఈ పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ చట్టబద్ధత కల్పించకపోతే బిజెపిని మట్టు పెడతామని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మాదిగ న్యాయం చేయాలని మాదిగలో మాది ఉపకులాలకు చట్టబద్ధత కల్పిస్తే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జలదంకి నరసింగరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఇన్చార్జి, అద్దంకి బాబు మాదిగ, పల్నాడు జిల్లా అధ్యక్షులు, మల్లవరపు బాబు మాదిగ, పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు, చిరుగురి నాగరాజు మాదిగ, నరసరావుపేట ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, రాములు మాదిగ పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు, అరివేణి నాగేంద్రబాబు మాదిగ యువసేన టౌన్ అధ్యక్షులు,ఆర్లగడ్డ బాలరాజు మాదిగ టౌన్ మాదిగ విద్యార్థి నాయకుడుమల్లవరపు మార్కు మాదిగకురు లలితా మాదిగపల్లె పోగు హుస్సేన్ మాదిగఎర్రగుంట్ల నంద కుమారి మాదిగకొమ్ము జ్యోతి మాదిగపాలిపోగు కుమారి మాదిగ గుండెపోగు నాగరాజు మాదిగకుమ్మరి గుంట వినయ్ మాదిగ ఈ దీక్షలో తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికం




పల్నాడు జిల్లా .సత్తెనపల్లి. సెప్టెంబర్ 9 (ప్రజా పాలన ప్రతినిధి.): పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి పై నిరాధార ఆరోపణలతో అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగున్నారేళ్లుగా ప్రజాస్వామాన్ని కొంచెం కొంచెంగా చంపుతూ నేడు పూర్తి స్థాయిలో చంపేశారని చెప్పారు. కేవలం చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేయటం తో ప్రజాస్వామ్యం చనిపోయేందని నేను చేపట్లేదని వ్యక్తి తప్పు చేసినప్పుడు అరెస్ట్ చేయోచ్చని పేర్కొన్నారు. చట్టానికి చంద్రబాబు నాయుడు, నేనో , మరొకరో అతీతుడిని కాదనన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కంపెనీ నుంచి కొంత నగదు బదలాయింపు జరిగిందని 2021 కట్టిన ఏఫీఐఆర్ 2023 లో రాజకీయ కక్ష తో కోర్టు కు వెళ్ళటానికి కూడా వీలు లేకుండా శుక్రవారం అర్ధరాత్రి, తెల్లవారు జామున అరెస్టు చేయటం ఏంటని ప్రశ్నించారు. ఆయన తప్పు చేశాడని అనుకుంటే నోటీస్ ఇవ్వచ్చు విచారణకు రావాలని పిలవచ్చు మాట్లాడవచ్చు అని చెప్పారు. అర్ధరాత్రి, అపరాత్రి అరెస్టు చేయోద్దని సుప్రీంకోర్టు ఎన్నో కేసుల్లో చెప్పినప్పటికీ 14 ఏళ్ళు ముఖ్యమంత్రి 40 సంవత్సరాల రాజకీయం 75 సంవత్సరాల వయసున్న వ్యక్తిని ఆ విధంగా భయానక పరిస్థితుల్లో అరెస్ట్ చేయడం కరెక్ట్ కాదన్నారు. 2024 ఎన్నికలలో విపక్ష పార్టీలు ఏకం కాకుండా అడ్డుకునేందుకు మాత్రమే అధికార పార్టీ ఇటువంటి కుట్రలకు తెర తీసిందని ధ్వజమెత్తారు. ఇటువంటి అప్రజాస్వామిక అరెస్ట్ లు పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

## టీ డీ పీ నాయకులు అరెస్ట్.. పలు చోట్ల నిరసనలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 9:భీమిలి నియోజకవర్గం నందు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ కు నిరసన తెలపకుండా ఉండాలని అడ్డుకోవడానికి భీమునిపట్నం టిడిపి ముఖ్య నాయకులు డీ ఏ యన్ రాజు, గంట నూకరాజు,గాడు అప్పలనాయుడు, పిట్ట సురేష్, కోరాడ రమణ, తమ్మిన సూరిబాబు, బడిగింటి నీలకంఠం, పాసి నర్సింగరావు, గరికిన కింగ్, కనకల అప్పలనాయుడు, బోని సురేష్, కొక్కిరి అప్పన్న లను అరెస్ట్ చేసి బీమిలి పోలీసుస్టేషన్ లో ఉ ంచడం జరిగింది. చంద్రబాబు అరెస్ట్ ను ఖండిస్తూ స్టేషన్ లోనే నల్ల బ్యాడ్జీలతో తమ నిరసన తెలియజేసారు. వైసిపి నాయకులు చేసిన లిక్కర్ స్కాం బయటపడుతుందనే భయం తో చంద్రబాబు గారిని అరెస్ట్ చేసి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నమేనని అన్నారు. ప్రభుత్వం పని చేస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి చేసే దుర్మార్గాల్ని లెక్కిస్తున్నారని, వారికి బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు.

## వైయస్సార్ బీమా తక్షణ సాయం అందించిన గంభీరం నాయకులు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 9 :విశాఖ జిల్లా ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ గంభీరం ఇందిరమ్మ కాలనీ లో ఇటీవల అకాలమరణం చెందిన పి రమణమ్మ వారి కుటుంబానికి ఈ రోజు అనగా శనివారం 9/9/2023 వైస్సార్ భీమా తక్షణ సాయం 10000/ నగదు ఇవ్వడం జరిగింది ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తల్లిని కలవడం చాలా బాధాకరం అని వైఎస్ ఎంపీపీ రామక్రిష్ణ చింతిస్తూ ఆమె ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని తమ కుమారులకు బరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ మరియు ఎక్స్ ఎంపీటీసీ ఉప్పాడ సూరిబాబు వెల్ఫేర్ సెక్రటరీ దివ్య వాలంటీర్ రమేష్ గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు

## కాకినాడ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులుగా దేవరపు మధు



పిఠాపురం ప్రజాపాలన ప్రతినిధి :ఎమ్మార్పీఎస్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులుగా పిఠాపురం మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన దేవరపు మధు నియమితులైనట్లు రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు ఈరోజు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నూకరాజు మాట్లాడుతూ దేవరపు మధు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అలాగే మాదిగ జాతి కోసం కష్టపడే పని చేసే వ్యక్తిత్వం ఉన్న మనిషి అని ఆయన అన్నారు. ఆయన కష్టపడి జాతి కోసం పనిచేస్తారని దృష్టిలో పెట్టుకొని ఆయనకి ఈ పదవి ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకి కృతజ్ఞతలు తెలియజేసిన ఉపాధ్యక్షులు దేవరపు మధు ఎస్సీ వర్గీకరణ సాధనే ప్రధమ లక్ష్యంగా అందర్నీ కలుపుకొని పనిచేస్తానని పోరాటాలు చేస్తానని ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## అలిపిరి పోలీస్ స్టేషనుకు సుగుణమ్మ తరలింపు



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి :తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను అలిపిరి పోలీస్ స్టేషనుకు తరలించారు. దీంతో ఆమె నివాసంలో వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆమె అరెస్టును పలువురు టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. ఆమెతో పాటు పలువురు నాయకులకు స్టేషన్కు తరలించారు.

## మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని వీరులపాడు స్టేషన్ కు తరలింపు




వీరులపాడు సెప్టెంబర్ 9 ప్రజా పాలన ప్రతినిధి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ నేపథ్యంలో నియో జ కవర్గంలోని అన్ని మండలాలలో ఉన్నటువంటి తెలు గుదేశం పార్టీ ముఖ్య నేతలను పోలీసులు అరెస్టు చే యడం జరిగింది. దానిలో భాగంగానే మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను గృహనిర్బంధం చేసి అనంతరం వీరులపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారుపోలీస్ స్టే షన్ వద్ద హైడ్రామా నడిచింది పోలీస్ స్టేషన్ వద్ద మా నాయకురాలు తంగిరాల సౌమ్యని చూపించాలంటూ తెదేపా శ్రేణుల ఆందోళన చేశారు స్టేషన్ ముందు తెదే పా నేతల ధర్నా నిర్వహించారుతంగిరాల సౌమ్య ని చూపించే వరకు స్టేషన్ ముందు ఆందోళన చేపడతా మని పోలీసులకు స్పష్టం చేసిన తెదేపా శ్రేణులు సౌ మ్య తెదేపా నేతలు మరియు కార్యకర్తలను స్టేషన్ ఆ వరణలో ఉండి పలకరించి మాట్లాడుతూమా అధినే త నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారుపులి అడ విలో ఉన్న నగరంలో ఉన్న పులి ఎక్కడైనా పులే అ న్నారుబాబు మళ్లీ ఎటువంటి మచ్చ లేకుండా పులి లా బయటకు వస్తారన్నారు

## ధర్నా చేస్తున్న టీడీపీ నేతలను అరెస్టు చేసిన పోలీసులు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా డాక్టర్ కోడెల శివరాం గారి ఆదేశానుసారంలి సత్తెనపల్లి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రధాన రహదారి పై లిరాస్తారోకోలి నిర్వహించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు. భారీగా ట్రాఫిక్ స్తంభించిందని రాస్తారోకో నిర్వహిస్తున్న పార్టీ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి సత్తెనపల్లి రూరల్ స్టేషన్ కు తరలించిన పోలీసులుఅరెస్టు చేసినవారిలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ పెద కరిముల్లా, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కోలుముల సైదా ,పట్టణ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, భీమవరం మాజీ సర్పంచ్ కొల్లు రామ మల్లేశ్వరరావు, దారా ముసలయ్య,పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు గుర్రం వేంకటేశ్వరరావు, 3 వ వార్డు పార్టీ అధ్యక్షులు కాట్రోతు పురుషోత్తం నాయక్, నలజాల కృష్ణ ప్రసాద్, పోతుగంటి నరసింహారావు, రాయుడు శ్రీనివాసరావు, కానుగుల శివనాగబాబు, ఓర్సు శ్రీహరి, మండేపూడి రసూల్, ఎం వెంకటేష్, రాయుడు నాగేశ్వరరావు, రాయుడు బ్రహ్మయ్య, పులమాల శ్రీను, దరువూరి శివరామ కృష్ణయ్య, గాలి ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ రెడ్డి సుధీర్ రెడ్డి అరెస్టు



శ్రీకాళహస్తి ప్రజా పాలన న్యూస్: శ్రీకాళహస్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని విజయవాడ కు సత్యవేడు మీదుగా వెళుతుండగా , ఆ సమయంలో సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ రెడ్డి సుధీర్ రెడ్డిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇది వైసిపి అరాచక పాలనని త్వరలో ప్రజలందరూ బుద్ధి చెప్తారని అన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర్ రావు నిరసన ధర్నా



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి. ):చంద్రబాబు అక్రమ అరెస్టు చేశారని నిరసిస్తూ నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండల కేంద్రమైన రొంపిచర్ల హైవే రహదారిపై టిడిపి నేతల ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు రొంపిచర్ల మండల టీడీపీ నాయకులు పులుకూరి జగ్గయ్య,శాఖమూరి రామ్మూర్తి, గాడిపర్తి సురేష్ పల్లె నాగిరెడ్డి, రామిశెట్టి కోటయ్య, పొనుగోటి సాంబశివరావు, కొలికొండ కొండలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు హౌస్ అరెస్టులు



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. శుక్రవారం సాయంత్రం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ స్కాం లో అరెస్టు చేయడం జరిగింది. ఈ అరెస్టు అల్లర్ల మధ్య టిడిపి నాయకులను ముందస్తు హౌస్ అరెస్టులులతో టిడిపి లీడర్ హేమకృష్ణను ఏర్పేడు సిఐ శ్రీహరి ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు.

# బైజూస్ ట్యాబ్లతో విషయ అవగాహన మరింత సులభం

## ట్యాబ్ల వినియోగంతో నాణ్యమైన విద్య

## సమస్య ఉన్న ప్రతి ట్యాబు సరి చేస్తాం

## జిల్లా నోడల్ అధికారి డా. వై. ధన్ రాజు





కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అభ్యసన, సామర్థ్యం పెం చేందుకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో బైజూస్ ద్వారా బోధన చేస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి డా. వి. రంగారెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బి క్యాంప్ ఇచ్చిన ట్యాబ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో జిల్లాలో సుమారు 30000 ట్యాబ్ లను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందించడం జరిగిందన్నారు. విద్యార్థులకు సరైన అవగాహన లేక ప నిచేయడం లేదని చెపుతున్నారని తెలిపారు. ట్యాబ్ లలో చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని సరిచేయడానికి ప్రతి మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులకు వర్చువల్ గా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో సుమారు 1400 ట్యాబ్ లు స్క్రీన్లు పగిలిపోయి ఉన్నట్లు గుర్తించామని, వీటి స్థానంలో కొత్త ట్యాబ్ లు విద్యార్థులకు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు. ప్రతి విద్యార్థి ట్యాబ్ ఉపయోగించే విధంగా 10 రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మొదటి దశ నాడు నేడు పాఠశాల లో 2000 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్లు ఏర్పాటు చేశామని, ఉపాధ్యాయులందరికి బోధన విధానం గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ట్యాబులు, ఇంటరక్టివ్ ఫ్లాట్ పానల్ మరియు స్మార్ట్ టివి లకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటె కర్నూల్ జిల్లా బైజూస్ నోడల్ ఆఫీసర్ డా. వై. ధన్ రాజు కు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా కర్నూల్ జిల్లా బైజూస్ నోడల్ ఆఫీసర్ డా. వై. ధన్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వి ద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్ ల వినియోగం వలన నాణ్యమైన విద్య సమకూరుతున్నదని, విద్యా ప్రమాణాలు పెంపొందుతున్నాయని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు ట్యాబ్ ల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ట్యాబ్ లో ఇచ్చిన కంటెంట్ తప్ప ఇంటర్నెట్ కంటెంట్ ను అప్లోడ్ చేసేందుకు, డౌన్లోడ్ చేసేందుకు అవకాశం లేకుండా ట్యాబ్ ల సాఫ్ట్ వేర్ ను రూపొందించడం జరిగిందన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల కొందరు విద్యార్థులు యాప్స్ లను డౌన్లోడ్ చేసేందుకు ప్రయత్నించడంతో కొన్ని ట్యాబ్ లలో సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తి పని చేయలేదన్నారు. ఎక్కడ తప్పు జరిగింది విద్యార్థులు గుర్తించలేకపో వడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరిం చేందుకు ఇప్పుడు అన్ని ట్యాబ్ లలో గూగుల్ అథంటికేటర్ సాఫ్ట్వేర్ ను అప్లోడ్ చేస్తున్నామన్నారు. దీని తర్వాత విద్యార్థి తమ దగ్గర ఉన్న ట్యాబ్ లలో మార్పులు చేసేందుకు ప్రయత్నిస్తే వెంటనే సంబంధిత స్కూల్ ప్రధానోపా ధ్యాయులకు, రాష్ట్రస్థాయిలోని కమాండ్ కంట్రోల్ సిబ్బందికి, మండల స్థాయిలో ఐటి సహాయకులుగా పనిచేసే ఉపాధ్యాయులకు సమాచారం వెళుతుందన్నారు. దీంతో ఏ పాఠశాలలో, ఏ విద్యార్థి తప్పు చేసారో సులభంగా తెలిసిపోతుందన్నారు. ట్యాబ్ లలో ఏవైనా మరమ్మతులు అవసరమైతే సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ కు ఇవ్వాలన్నారు. వాటిని వారు ఉచితంగా మరమ్మతులు చేసి తిరిగి ఇస్తారన్నారు. అనంతరం విద్యార్థులతో వారు ముఖాముఖి మాట్లాడారు. ట్యాబ్ ల వినియోగంపై విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను సక్రమంగా ఉపయోగించుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గపు చర్య

### పట్టణ బంద్ కు పిలుపునిచ్చిన టిడిపి నేతలు

### అంబేద్కర్ విగ్రహం ఎదుట బైఠాయించిన టిడిపి శ్రేణులు



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిని సిఐడి పోలీసులు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏ1 గా ఉన్నారంటూ.. నంద్యాలలో అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్యని అక్రమ అరెస్టును నిరసిస్తూ.. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు లిగౌ శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారిలి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరులో టిడిపి నేతలు శనివారంపట్టణ బంద్ కు పిలుపునిచ్చారు. పురవీధుల గుండా ర్యాలీ చేపట్టి చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట టిడిపి నేతలు బైఠాయించారు. సైకో పాలన పోవాలి, సైకిల్ పాలన రావాలి అంటూ... నినదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కురువ సాధికారిక కమిటీ సభ్యులు, అడ్వకేట్ కె.టి. మల్లికార్జున, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, నందవరం మండలం టిడిపి నాయకులు ముగతి వీరారెడ్డి, ఎమ్మిగనూరు మండలం టిడిపి నాయకులు పార్లపల్లి పాపారాయుడు, లక్ష్మన్న, మాచుమాను దొడ్డి శ్రీనివాసులు, కె. తిమ్మాపురం గ్రామ నాయకులు ఉప్పర వీరేష్, బీటీ చిన్న హనుమంతు, బోయ రంగన్న, గుడికల్ కోలంట్ల నాగరాజు, కోలంట్ల వెంకటేష్, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె.యం.డి. అబ్దుల్ జబ్బర్, మదిరే పీర్ భాష, గోరా భాష, మహబూబ్ బాషా, ఆఫ్గాన్ వలి భాష, పట్టణ టిడిపి ఎస్సీ సెల్ నాయకులు దర్జీ మోషన్న, సప్లయర్స్ బంగారప్ప, జగతాప్ జైపాల్, పందికోన సురేష్, కోట్ల యువసేన సభ్యులు హనుమంతు, కర్ణ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేయడం అక్రమం హేయమైన చర్య అని వారి అరెస్టును నిరసిస్తూ రాజుపాలెం మండలం టిడిపి పార్టీ ఆధ్వర్యంలో రాజుపాలెం మండలం కొండమోడు జంక్షన్ లో అద్దంకి నార్కెట్ పల్లి హైవే రోడ్డుపై రాస్తారోక్ నిర్వహించడం జరిగింది. దీనితో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి ముఖ్యమంత్రి జగన్ డాం డాం సైకో పోవాలి సైకిల్ రావాలి చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలి అంటూ నినాదాలు చేశారు అనంతరం రాజుపాలెం %ూ.×% రంగ ప్రవేశం చేసి టిడిపి నాయకులతో ఎస్సై నారాయణ మాట్లాడుతూ ఈ రాస్తారోక్ వలన వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని రాస్తారోక్ విరపింప చేయాలని కోరటంతో పోలీసులకి టిడిపి నాయకులకు కొద్దిసేపు తోపులాట జరిగింది అనంతరం రాస్తారోక్ ని విరపింప చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పల్లపాటి పెదరాజు మాజీ మండల అధ్యక్షుడు అంచుల నరసింహారావు నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు చిన్నబోయిన రాఘవ యాదవ్ రాజుపాలెం మాజీ ఎంపీపీ గుప్తా వెంకటరావు రాజుపాలెం మాజీ ఉపాధ్యక్షుడు వర్ల శ్రీనివాసరావు కెనాల కాలువ మాజీ డైరెక్టర్ అంకాల ప్రభుదాస్ పల్నాడు జిల్లా తెలుగు యువత కార్యదర్శి కోటా జోసెఫ్ టిడిపి నాయకులు సాని కొమ్ము కోటిరెడ్డి గంగవరపు రామలక్ష్మణుడు ఏపూరి రామయ్య నల్లగొర్ల సాంబశివరావు శనగ పూల నరసింహారావు వసా వెంకటేశ్వర్లు మైనారిటీ నాయకులు సుభాని దూదేకుల బాల సైదా గణేష్ వెంకట్రావు గుప్తా బ్రహ్మానందం బెల్లంకొండ రాంబాబు టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్.. చిత్తూరు జిల్లాలో టిడిపి నేతల ఆందోళన



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి :నంద్యాలలో చంద్రబాబునాయుడు అరెస్టు నేపథ్యంలో ముందుజాగ్రత్తగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టిడిపి నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. చంద్రగిరిలో పులివర్తి నాని, తిరుపతిలో సుగుణమ్మ, పూతలపట్టులో మురళీమోహన్ సహా నియోజకవర్గ ఇంచార్జులు, నాయకులను గృహ నిర్బంధం చేసినట్లు సమాచారం. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

## "చంద్రబాబు" అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన అంచుల నరసింహారావు

రాజుపాలెం- ప్రజాపాలన : ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజు. ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసి దేశ విదేశాల్లో విజనరీ లీడర్ గా మన్ననలు పొందిన గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారిని అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం చాలా దారుణమన్నారు.తెలుగు ప్రజల యొక్క ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబు గారిపై ఆధారాలు లేని కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమైన చర్య. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానంతెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక ఆసహనంతో పజల మద్యన ఉన్న చంద్రబాబు గారిని ఈ విధంగా అరెస్ట్ చెయ్యడం పిరికిపంద చర్య. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు గారు కడిగిన ముత్యంలా అక్రమ అరెస్టను చేదించుకొని వస్తారు.చంద్రబాబు గారి మీద నింద వెయ్యడం సూర్యుని వెలుగుకి చెయ్యి అడ్డు పెట్టడమే అంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం తెలుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి, నారా చంద్రబాబు గారిని వెంటనే విడుదల చేయాలని అంచుల నరసింహారావు డిమాండ్ చేశారు.

## మురుగునీటిని తొలగించాలి



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్ :ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామపంచాయతీలోని రైస్ మిల్ వీధి, నడివీధి, మెయిన్ వీధిలో మురికి నీరు చేరడంతో విద్యార్థిని, విద్యార్థులు అందరూ చాలా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గ్రామ ప్రజలందరూ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గున్నేరు కిషోర్ రెడ్డి ను ఆదేశించడంతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే గ్రామ ప్రజల విన్నపంకు వెంటనే స్పందించి వీదిలోని మురుగునీటిని తొలగించడం, రోగాలకు బారిన పడకుండా గ్రామ ప్రజల కోసం బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్ కూడా చేయించాలని అదేసలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంకమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు మండల అధికారి ప్రతినిధి టి ముని కృష్ణారెడ్డి, విఆర్ఓ మనీ, అంకిరెడ్డి ,సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, ముని కృష్ణారెడ్డి, గాండ్ల నరేష్ మరియు వాలంటీర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## మాస్ అండ్ క్లాసీగా "ఆదికేశవ" ఫస్ట్ సింగిల్.!




మెగా యంగ్ హీరో పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు శ్రీకాంత్ రెడ్డి తెరకేకించిన ఇంట్రెస్టింగ్ చిత్రం "ఆదికేశవ". మరి ఈ చిత్రంతో మంచి మాస్ ఇమేజ్ ని కూడా టార్గెట్ చేసిన వైష్ణవ్ తేజ్ ఇప్పటికే టీజర్ పోస్టర్ లతో మంచి హైప్ ను అందుకున్నాడు. ఇక ఈ సినిమా నుంచి మేకర్స్ అయితే ఇపుడు ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేశారు. ఇపుడు మంచి ఫామ్ లో ఉన్న తమిళ సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ ఈ చిత్రానికి సంగీతం అందించగా తాను ఇచ్చిన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ అయితే మంచి క్లాస్ అండ్ మాస్ గా ఉందని చెప్పాలి. రామజోగయ్య శాస్త్రి ఇచ్చిన సాహిత్యం అలాగే రాహుల్ సిప్లిగంజ్ గాత్రంతో మంచి మాస్ గా ఈ సాంగ్ అనిపిస్తుండగా విజువల్ పరంగా చాలా రిచ్ గా ఈ సాంగ్ విదేశాల్లో కనిపిస్తుంది. అలాగే వైష్ణవ్ మరియు శ్రీలీల ల కెమిస్ట్రీ మెయిన్ గా ఇద్దరూ కూడా తమ డాన్స్ స్టెప్స్ తో ఇంప్రెస్ చేసారని చెప్పొచ్చు. మొత్తానికి అయితే ఆదికేశవ ఫస్ట్ సాంగ్ బాగానే ఉంది. ఇక ఫుల్ ఆల్బమ్ ఎలా ఉంటుందో చూడాలి.

## నార్త్ లో మళ్ళీ భారీ వసూళ్లు కొడుతున్న షారుఖ్.!




బాలీవుడ్ స్టార్ హీరో బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం "జవాన్" హవా ఇప్పుడు వరల్డ్ వైడ్ నడుస్తుంది. మరి షారుఖ్ ఖాన్ తన గత చిత్రం "పఠాన్" తో మాసివ్ కం బ్యాక్ ని తాను అందుకోగా దాని తర్వాత చేసిన ఈ సినిమా దానికి మించి సెన్సేషనల్ బాక్సాఫీస్ పెర్ఫామెన్స్ ని అయితే అందుకుంది. మరి ఈ చిత్రం కూడా పఠాన్ తరహాలోనే ఎలాంటి చేంజ్ లేకుండా సాలిడ్ పెర్ఫామెన్స్ ని బాక్సాఫీస్ దగ్గర కనబరుస్తుంది. మరి నార్త్ బెల్ట్ లో అయితే ఈ చిత్రం మొదటి రోజే 66 కోట్లకి పైగా భారీ వసూళ్లు ఓపెనింగ్స్ సాధించగా రెండో రోజు అయితే 46 కోట్లకి పైగా వసూలు చేసింది. దీనితో ఈ చిత్రం ఒక్క హిందీ వసూళ్లే రెండు రోజుల్లో 111 కోట్లకి పైగా రాబట్టేసింది. దీనితో హిందీ నుంచి జస్ట్ రెండు రోజుల్లోనే 100 కోట్ల క్లబ్ లో ఈ సినిమా చేరిపోయింది. మొత్తానికి అయితే షారుఖ్ మళ్ళీ తన రికార్డ్స్ తానే బ్రేక్ చేసుకుంటాడో లేదో చూడాలి.

## నవాజుద్దీన్ మాజీ భార్యపై దుబాయ్ ప్రభుత్వం వేటు!





బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ– అతని భార్య అలియా మధ్య వివాదాలు ఆ మధ్య దేశ వ్యాప్తంగా ఎంత సంచలనమయ్యాయో తెలిసిందే. నవాజుద్దీన్‌పై ఏకంగా అత్యాచారం కేసు కూడా ఫైల్ చేసింది అలియా. దుర్వినియోగం– అవిశ్వాసం – పిల్లల్ని తిరస్కరించడానికి వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టి నానాయాగీ చేసింది. ప్రతిగా ఇద్దరు విడాకులతో వేరయ్యారు. ఆ తర్వాత ఆమె దుబాయ్ లో స్థిరపడింది. అలాగే కొత్త బోయ్ ఫ్రెండ్ తో కొత్త జీవితం మొదలు పెట్టినట్లు వార్తలొచ్చాయి. ఇది కేవలం ప్రచారం మాత్రమే అందులో వాస్తవాలు తెలియాల్సి ఉంది. అయితే తన జీవితంలో పిల్లలు కన్నా ఎవరూ ఎక్కువ కాదని చాలా సందర్భాల్లో అలియా తెలిపింది. ఇలా సంతోషంగా సాగిపోతున్న అలియా జీవితంలో దుబాయ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తాజాగా అలియా పై దుబాయ్ ప్రభుత్వం అనర్హత వేటు వేసింది. తన పిల్లల చదువుల కోసం దుబాయ్‌లో ఉన్న ఆలియాకు సెప్టెంబర్ 7న దుబాయ్ అద్దె వివాదాల అధికారులు ఎవిక్షన్ నోటీసును అందించారు. అలాగే అదనంగా దుబాయ్ ప్రభుత్వం నుండి బహిష్కరణ నోటీసు కూడా అందింది. ఆమె 27,183,00 దిర్హామ్‌లు చెల్లించడంలో విఫలమవ్వడంతో ఈనోటీసులు జారీ అయ్యాయి. ఆమె బహిష్కరణ చట్టపరమైన చర్యకు దారి తీస్తుంది. ఇకపై అలియా దుబాయ్ లో ఉండాలంటే చట్టపరంగా చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాతే అక్కడ ఉండటానికి అర్హురాలు అవుతుంది. లేదంటే ఇండియా తిరుగు ప్రయాణం తప్పదు. మరి ఈ వివాదంపై అలియా స్పందన ఎలా ఉంటుందో చూడాలి. ఇక నవాజుద్దీని సైంధవ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమవుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో ఆయన ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. అలాగే బాలీవుడ్ లో పలు సినిమాలతో బిజీగా ఉన్నారు. మరి మాజీ భార్య దుబాయ్ బహిష్కరణపై ఆయన కామెంట్ ఏదైనా ఉంటుందా? అన్నది చూడాలి.

## కారంచేడు అమ్మాయితో అభిరామ్ పెళ్లి నిశ్చయం!



దగ్గుబాటి కుటుంబం ఇంట మళ్లీ పెళ్లి భాజాలు మోగబోతున్నాయా? రామానాయుడు ముద్దుల మనవడు... సురేష్ బాబు తనయుడు అభిరాం పెళ్లి కోడుకు కాబోతున్నాడా? అంటే అవుననే తెలుస్తోంది. మరి వధువు ఎవరు? అంటే రామానాయుడు కుటుంబానికి చెందిన చాలా దగ్గర బంధువని తెలిసింది. దివంగత రామానాయుడు తమ్ముడు మనవరాలినే ( సురేష్ బాబు చెల్లెలు కుమార్తె) అభిరాం పెళ్లాడబోతున్నాడుట. ప్రస్తుతం దగ్గుబాటి కుటుంబం పెళ్లి హడావుడిలోనే పడినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమ్మాయి మాస్ కమ్యూనికషన్ చేసిందని సమాచారం. ఆ కుటుంబం కారంచేడులో ఉంటుందిట. మరి ఇది ప్రేమ వివాహమా? పెద్దల కుదిర్చిన పెళ్లా? అంటే ప్రేమ వివాహంగానే తెలుస్తోంది. అభిరాం–అమ్మాయి ఇద్దరు చిన్నప్పటి నుంచి ఇష్టపడుతున్నారుట. ఆవిషయం పెద్దలకు తెలియడంతో వివాహ బంధంతో ఒకటి చేయాలని నిశ్చయించినట్లు సన్నిహితుల నుంచి తెలిసింది. అలాగే వాళ్లిద్దరి పెళ్లి చేయాలని రామానాయుడు కూడా అనుకునేవారుట. ఆయన కోరిక కూడ ఈ రకంగా నెరవేరుతుందని చెప్పొచ్చు. వివాహం భారత్ లో కాకుండా విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఆ దేశం శ్రీలంక అని తెలిసింది. ఆదేశంలో ఓ అందమైన ప్రదేశంలో ఈ పెళ్లికి సన్నాహాలు చేస్తున్నారుట. అలాగే పెళ్లి తేదీ కూడా నిర్ణయించారుట. డిసెంబర్ 6న వివాహం జరుగుతుందని సమాచారం. ఇక పెళ్లి శుభ లేఖ చాలా స్పెషల్ గా డిజైన్ చేయిస్తున్నారుట. కారంచేడులోని రామానాయుడు ఉన్న పాత ఇల్లు అప్పట్లో ఎలా ఉండేదో అలాగే పెళ్లి శుభలేఖల మీద అచ్చు వేయిస్తున్నారుట. ఆ కుటుంబానికి అనుబంధంగా ఉన్న మరికొన్ని గుర్తులు కూడా శుభలేఖలో కనిపించనున్నాయట. ప్రస్తుతం పెళ్లి కుమార్తె కుటుంబం మొత్తం కారంచేడులోనే ఉంటుందిట. అక్కడ భారీగా ఆస్తులు ఉండటంతో అక్కడే స్థిరపడినట్లు తెలుస్తోంది. ఇక అభిరాం ఇటీవలే 'అహింస' సినిమాతో హీరోగా పరిచయమైన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. ప్రస్తుతం రెండవ సినిమా పనుల్లో ఉన్నారు. ఇంతలో అభిరాం పెళ్లి వార్త టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది.

## పవన్ "ఓజి" పై లేటెస్ట్ అప్డేట్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "ఓజి" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం షూటింగ్ ఆల్రెడీ చాలా వరకు కంప్లీట్ కాగా ఈ సినిమా ఒక్క ఇండియా లోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ చిత్రం విషయంలో పవన్ కూడా చాలా ఏళ్ల తర్వాత హైదరాబాద్ కానీ ఇండియా కానీ వదిలి వేరే దేశాల్లో షూటింగ్ చేసింది కూడా చాలా తక్కువ మరి ఇది ఇపుడు "ఓజి" కి రాగా మేకర్స్ అయితే గత కొన్ని రోజులు నుంచి థాయిలాండ్ ఇతర ప్రాంతాల్లో లొకేషన్స్ ని లాక్ చేసుకోగా ఇక ఈరోజు నుంచి అయితే బ్యాంగ్ కాక్ లో షూట్ స్టార్ట్ అయ్యినట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. మరి ఇపుడు సినిమా షూట్ 60వ రోజుకి చేరుకున్నట్టుగా సినిమా డిఓపి రవిచంద్రన్ తెలిపారు. దీనితో ఓజి షూట్ మళ్ళీ రీస్టార్ట్ అయ్యింది అని చెప్పాలి.

## సంక్రాంతి సినిమాలు.. సలారే డిసైడ్ చేయాలి



తెలుగు చిత్ర సీమకు సంక్రాంతి పెద్ద సీజన్. ఒకే సారి మూడు నాలుగు చిత్రాలు ముగ్గుల పండక్కి వచ్చినా.. సినిమా బాగుంటే చాలు ఆదరించి ఆశీర్వదిస్తుంటారు ప్రేక్షక దేవుళ్లు. సినిమా మరింత కాస్త ఎక్కువ బాగుంటే.. కాసుల వర్షమే. అందుకే ఈ ముగ్గుల పండగ బరిలో.. బాక్సాఫీస్ ముందు అదరగొట్టేందుకు స్టార్ హీరోలతో పాటు యువ కథానాయకులు ఉవ్విళ్లూరుతుంటారు. అలానే ఈ సీజన్ బెర్త్ కన్ఫామ్ చేసుకోవడం కోసం చాలా కాలం ముందు నుంచే ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ ప్రతీసారి ఈ సీజన్ కోసం ముందుగా ఎన్ని సినిమాలు కర్చీఫ్ లు వేసిన.. . తీరా ఆ సమయానికి కొంతమంది వెనక్కి తగ్గడం, రేసులోకి కొత్త వారు రావడం జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు ఆలోగా తమ షూటింగ్ లను పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అయ్యే సినిమాలు ఏంటనేది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా మారింది. అదే సమయంలో ఇప్పుడంతా ఇండస్ట్రీలో సలార్ రిలీజ్ డేట్ కూడా హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ నెల చివర్లో రావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. దీంతో ఈ చిత్రం కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడనేది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే ముందున్న పండగలన్నీ కూడా ఇప్పటికే మిగతా సినిమాల రిలీజ్ డేట్ లతో భర్తీ అయిపోయాయి. ఒకవేళ ఏదో ఒక పండగనే లక్ష్యంగా సలార్ బరిలోకి దిగితే.. మిగిలిన చిత్రాల రిలీజ్ డేట్లు సర్దుబాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చిన్న హీరోల సినిమాలే కాదు, పెద్ద హీరోల సినిమా రిలీజ్ డేట్లు కూడా. 2024 సంక్రాంతిలోనూ ఇదే రిపీట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అసలు రాబోయే ముగ్గుల పండక్కి దాదాపు అరడజను సినిమాలు బెర్త్ లు ఖరారు చేసుకున్నాయి. మహేశ్‌బాబు గుంటూరు కారం, రవితేజ ఈగల్, నాగార్జున నా సామిరంగ, తేజ సజ్జా హను–మాన్‌తో పాటు విజయ్ దేవరకొండ – పరశురామ్ చిత్రాలు ఈ సంక్రాంతికే రిలీజ్ ను ఇప్పటికే కన్ఫామ్ చేసుకున్నాయి. అలాగే ప్రభాస్ కల్కి కూడా ఈ పండగ లక్ష్యంగానే రెడీ అవుతున్నాయి. వీటిలో హనుమాన్ తప్ప మిగతా వన్నీ కూడా చిత్రీకరణ దశలోనే ఉన్నాయి. మరి ముగ్గుల పండగకి ఇంకా నాలుగు నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది. మరి




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61, 3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.